జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, మే 01, 2024 పేజీలు : 12

## సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తి చేయాలి



- పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- ప్రింటింగ్ ప్రెస్ ను సందర్శించి పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను పరిశీలించిన పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి

7లో..

తెలంగాణకు మోడీ ఇచ్చింది

# గాడిద గుడ్డు మాత్రమే

హిందూ సాంప్రదాయాన్ని అవమానపరిచిన మోడీ




- రాముని అక్షితలు దేవాలయం పూర్తికాకముందే పంపిణీ
- గుండు,అర గుండును పక్కకు నెట్టండి
- రామప్ప శివుని సాక్షిగా 2 లక్షల రుణమాఫీ చేస్తా
- జమ్మికుంట జన జాతర సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జమ్మికుంట,ఏప్రిల్30( ప్రజా జ్యోతి): దేవుడు గుడిలో ఉండాలి ,భక్తి గుండెల్లో ఉండాలి కానీ రాముని పేరు చెప్పుకొని హిందూ సాంప్రదాయానికి మాయని మచ్చలు వచ్చే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని ,అయోధ్య రామాలయం పూర్తి కాకముందే రాములోరి అక్షింతలను 15 రోజుల ముందు పంపిణీ చేసి హిందూ సాంప్రదాయాలను మంటగలిపిన ఘన చరిత్ర ప్రధాని మోడీకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు .మంగళవారం హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మిగతా 2లో..






## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం

- ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు
- పకడ్బందీగా ఏర్పాట్లు
- పోటీలో 28 మంది అభ్యర్థులు
- ఆ మేరకు ఈవీఎంలను అదనంగా సమకూరుస్తాం
- ఎన్నికల నిబంధనలు పాటించాలి
- పోలింగ్ స్టేషన్లల్లో
- అన్ని వసతులు కల్పిస్తాం
- మే 3 నుంచి హోమ్ ఓటింగ్ ప్రారంభం
- నాలుగు రోజుల పాటు ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

6లో..

# బీజేపీని బదనాం చేసేందుకు కుట్రలు

- నీచస్థాయికి చేరిన కాంగ్రెస్ రాజకీయాలు
- ఫేక్ వీడియోలతో పేదలను గందరగోళంలో పడేస్తారా?
- ఢిల్లీ నోటీసులతో కాంగ్రెస్ నైజం బయటపడింది
- 6 గ్యారంటీలు, చేసిన పనులపై మాట్లాడి ఓట్లడగండి
- 8న ఎములాడలో మోదీ సభను దిగ్విజయవంతం చేయండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



వేములవాడ, ఎప్రిల్ 30, (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు నీచాతి నీచ స్థాయికి దిగజారాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈనెల 8న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేములవాడ వస్తున్న నేపథ్యంలో మంగళవారం ఎములాడ విచ్చేసి పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని పరిశీలించారు. అనంతరం వేములవాడ నియోజకవర్గ నేతలతో సమావేశమై సభ ఏర్పాట్లు, జన సమీకరణపై చర్చించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, వాసాల రమేశ్, ఎర్రం మహేశ్, గంద్ర నళిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీని నేరుగా ఎదుర్కొనే దమ్ములేక ఫేక్ వీడియోలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలనుకుంటోందన్నారు. రిజర్వేషన్ల రద్దుపై తాము అనని మాటలను అన్నట్లుగా ఫేక్ వీడియో చిత్రీకరించి పేదల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని మిగతా 2లో..

# బీజేపీని బదనాం చేసేందుకు కుట్రలు



మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. కరీంనగర్ లో కాంగ్రెస్ డిపాజిట్ రాదని తెలిసి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఆక్రోశంతో అసభ్య పదజాలం ఉపయోగిస్తూ మరింత దిగజారిపోతున్నారని చెప్పారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే చేసిన అభివృద్ధితోపాటు వంద రోజుల్ల 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 8న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వేములవాడకు వచ్చే అవకాశ ముందని, రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఎములాడలో ఉదయం 9 గంటలకు బహిరంగ సభను ఏర్పాటు చేయబోతున్నం అన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని ప్రజలకు, బీజేపీ కార్యకర్తలను కోరారు. ఎములాడ రాక సందర్భంగా ఎన్నికల్ కోడ్ అడ్డంకి కాకపోతే మోదీ రాజన్నను దర్శించుకుంటామని, రాష్ట్రంలో నీచాతి నీచమైన రాజకీయాలు తెలంగాణలో కొనసాగుతున్నాయని, దేశానికి తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదముందన్నారు. రాజకీయ పార్టీలన్నీ స్ఫూర్తిదాయంగా వ్యవహరించాలే తప్ప సభ్య సమాజం తలదించుకునేలా ఉండొద్దన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల అడ్డాగా ఫోన్ ట్యాపింగ్ చేస్తూ ప్రత్యర్థి పార్టీలను బెదిరించడంతో పాటు చివరకు భార్యాభర్తల ఫోన్లు వినే దుస్థితికి దిగజారిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ వీడియోలు సృష్టిస్తూ లేనిది ఉన్నట్లు చూపిస్తూ బీజేపీని బదనాం చేసేందుకు కుట్రలు చేయడం సిగ్గు చేటు అన్నారు. బీజేపీ అంటే కాంగ్రెస్ కు భయం పట్టుకుందని, తెలంగాణలో అత్యధిక స్థానాలు బీజేపీ గెలుస్తోందనే భయంతో ఫేక్ వీడియోలతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తోందన్నారు. 6 గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలు గుర్తించారన్నారు. ఈసారి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధమైయ్యారని, ఇది గమనించిన కాంగ్రెస్ నేతలు మోదీ ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేయబోతున్నారంటూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. పేదలు భయానక స్థితిలో జీవించేలా చేస్తున్నారని, రిజర్వేషన్లను పక్కాగా అమలు చేసే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. అంబేద్కర్ ఆశయాలను తూచ తప్పకుండా అమలు చేస్తన్న ప్రభుత్వం మోదీ అన్నారు. అంబేద్కర్ ను ఓడించిందని, ఆయనను అడుగడుగునా అవమానించిన దుష్ట పార్టీ కాంగ్రెస్ అన్నారు. గిరిజన మహిళను రాష్ట్రపతిగా నిలబెడితే ఓడించేందుకు కుట్ర చేసిన పార్టీ కాంగెస్ అని, రిజర్వేషన్లకు తూట్లు పొడిచిన పార్టీ కాంగ్రెస్ అని, అలాంటి పార్టీ బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేయబోతోందంటూ దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటు అన్నారు.

దమ్ముంటే 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేకపోయారో చెప్పండని, దమ్ముంటే చేసిన అభివృద్ధి గురించి మాట్లాడాలని అన్నారు. ఢిల్లీ నుండి సీఎంకు నోటీసులు అందిన తరువాత కాంగ్రెస్ బండారం బయటపడిందని, ఫేక్ వీడియోల భాగోతం బయటపడిందని, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ 2019లో నాపై పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కలేదన్నారు. అలాంటి వ్యక్తి నామీద ఇష్టమొచ్చినట్లు తిడుతుంటే జనం నవ్వుకుంటున్నరన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ప్రజలకు తెలియదని, ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ అభ్యర్థి సైతం నేను అనని మాటలను అన్నట్లుగా ఫేక్ వీడియోను తయారు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నడన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఏనాడూ ప్రజా సమస్యలు పట్టించుకోలేదని, ఏనాడూ పోరాటం చేయలే అన్నారు. అవినీతికి పాల్పడి దోచుకున్న సొమ్ముతో ఓట్లు కొనాలని చూస్తున్నరని, రెండు పార్టీలకు డిపాజిట్లు దక్కే పరిస్థితి లేదని పేర్కొన్నారు







# తెలంగాణ కు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జన జాతర సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు .కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతం పేరుతో అన్నదమ్ముల్లాగా కలిసి ఉన్న దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని ,రాముని తామే దేశ ప్రజలకు దేవునిగా పరిచయం చేసినట్లు డబ్బాలు కొట్టుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు .గ్రామ దేవతలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి దేవునికి మొక్కుతూ మన హిందూ సాంప్రదాయాన్ని అనాదిగా కాపాడుకుంటూ వస్తుంటే బిజెపి వాళ్లు మాత్రం దేశ ప్రజలకు మేమే హిందుత్వం గురించి నేర్పినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు .మతం పేరుతో ఎన్నికల్లో ప్రచారం కొనసాగిస్తూ ఓటర్లను మాయ చేస్తున్న గుండు అర గుండు గాళ్లను పక్కకు నెట్టి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ని రెండు లక్షల పై చీలుకు మెజారిటీతో గెలిపించాలని వేలాదిగా తరలివచ్చిన ప్రజలను ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఈ సందర్భంగా కోరారు .

**ఉద్యమాల గడ్డ కరీంనగర్ జిల్లా ....**

పోరాటాల గడ్డ కరీంనగర్ జిల్లా అని తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమానికి ఊపిరిలోది స్వరాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసిన చరిత్ర కలిగిన గడ్డ కరీంనగర్ జిల్లా అని అలాంటి కరీంనగర్ నుండి ఏం సత్యనారాయణ రావు ,జే చొక్కా రావు ఇలాంటి నాయకులు పేద ప్రజల కోసం పోరాడిన ఘన చరిత్ర కలిగిన జిల్లా కరీంనగర్ అని ఆయన కొనియాడారు . 2004,2006,2008 లో ఎన్ని సార్లు ఉప ఎన్నికలు వచ్చినా చంద్ర శేఖర్ రావు కు అండగా నిలబడ్డారు . అలాంటి కరీంనగర్ ను కెసిఆర్ నిర్లక్ష్యం చేసి,మిమ్మల్ని వదిలి పాలమూరు కు వస్తె కూడా ఉద్యమాన్ని నీరు గార్చ వద్దు అని కే సి అర్ ను ఎం పి గా గెలిపించారాని గుర్తు చేశారు..సెమీ ఫైనల్స్ లో చంద్ర శేఖర్ రావు ను చిత్తు చిత్తుగా ఓడించారు ...

**రాబోయే ఫైనల్స్ లో నరేంద్ర మోడీ నీ కూడా చిత్తుగా ఓడించాల్సిన బాధ్యత మీదే :**

పార్లమెంట్ ఎన్నికలకు ముందు 2023 నవంబర్ లో జరిగిన సెమీ ఫైనల్ లాంటి తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కెసిఆర్ కు కారు కాల్చి వాత పెట్టి బుద్ధి చెప్పిన తెలంగాణ ప్రజలు ఫైనల్ ఎలక్షన్ అయిన పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీ అయినా బిజెపికి బుద్ధి చెప్పి తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీతో అందించాల్సిన బాధ్యత ప్రజలందరూగా మీ పైన ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు .తెలంగాణకు రావలసిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీ పేట్ రైల్ కొచ్ ఫ్యాక్టరి,ఐ ఐ ఎం, ఐ ఐ టి తెలంగాణ కు ఇవ్వాల్సి ఉండే కానీ తెలంగాణ కు నరేంద్ర మోడీ ఒక్క రూపాయి ఇవ్వలేదు సరి కదా నరేంద్ర మోడీ 1600 మంది తెలంగాణ అమరులను,తెలంగాణ తల్లి నీ పార్లమెంట్ లో అవమాన పరిచినప్పుడు పార్లమెంట్ లో బండి సంజయ్ ఉండే ,మరి ఏమి చేసిండు ఐదు సంవత్సరాలలో బండి సంజయ్ ఏటా ఐదు కోట్ల రూపాయల చొప్పున 25 కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వం నుండి గాడిది గుడ్డును మాత్రమే తీసుకొచ్చారని బండి సంజయ్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చేరి గారు...హిందుత్వాన్ని ఓట్ల కోసం బీజేపీ వాళ్ళు వాడుకుంటున్నారు.చిల్లర పైసలు అడుక్కున్నట్లు దేవుడి ఫొటో చూపించి వోట్లు అడుక్కుంటున్నా బీజేపీ వాల్లు దళితులకు విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ ను అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా హక్కు కల్పించారు.ఆ హక్కుల ద్వారానే కవ్వం పల్లి సత్యనారాయణ డాక్టర్ అయ్యారు,అడ్లూరు లక్ష్మణ్ ఎం ఎల్ ఏ అయ్యారు పక్కనే ఉన్న బలరాం నాయక్ మంత్రి అయ్యారు. బీజేపీ వారు మేము కల్పించిన రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో దాదాపు 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయక పక్కన పెట్టారు...400 వందల సీట్లు వస్తె రాజ్యాంగాన్ని సవరణ చేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతోందని తీవ్రంగా దుయ్యబడ్డారు... బి సి ,ఎస్ సి ,ఎస్ టి రిసర్వేషన్ లను రద్దు చేస్తారు.కాబట్టి పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ , బిఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టాలని ఓటర్లను కోరారు. .ప్రధాని నరేంద్రమోడీ ఇయ్యల్లనో రేపో ఈ కరీంనగర్ గడ్డ మీద అడుగుపెడతారు. ప్రజలను మాయ మాటలు చెప్పి మోసం చేసి ఓట్లు దండుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అలాంటి బీజేపీ పార్టీకిప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రిజర్వేషన్ లను రద్దు చేసే హక్కు బిజెపి పార్టీకి ఎవరు ఇచ్చారు అని నిలదీశారు .ఈ ఎన్నికల్లో బీజేపీ ఓడల్నా ,గెలవలా అన్న నిర్ణయాన్ని ప్రజలే తీసుకోవాలని సూచించారు .నేను రెండు మూడు వేదికల్లో రిజర్వేషన్ ల గురించి మాట్లాడినా ,నాకు నోటీసు లు ఇచ్చారు.నన్ను గత ప్రభుత్వ హయాములో కే సి అర్ జైల్ కు పంపాడు.మరి ఇయ్యల్ల ఏమైంది,కార్ కరాబ్ అయింది.కార్ కరాబ్ ఐతే బస్ వేసుకొని వస్తె తిక్కలోడు తిరునాల్లకు పోయినట్లు ఉంది అని అన్నారు..

**బీజేపీ ,బి అర్ ఎస్ కు చీకటి ఒప్పందం ఉంది.....**

ఖమ్మం,నల్గొండ లాంటి సీట్లలో బీజేపీ వాళ్లు బి అర్ ఎస్ కు సపోర్ట్ చేయాలని ఒప్పందం ఉంది. కే సి ఆర్ ఇంటి మీద వాలిన కాకి మా గోడ మీద వాలిన కూడా మా కార్యకర్తలు కాల్చి పడేస్తారు.టిఆర్ఎస్ వాళ్ళతో మా ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదు .కే సి ఆర్ ను ఇండియా కూటమిలో చేర్చుకోవటం లేదు .పార్లమెంట్ ఎన్నికల్లో హంగ్ పార్లమెంట్ వస్తది అని ,నామా నాగేశ్వరరావు ను ఎం పి నీ చేస్తే మంత్రి అవుతాడు అని కే సి అర్ అంటున్నాడు .ఈ దేశములో సెక్యులర్ ఇజాన్ని కాపాడాలి అని సి పి ఎం , సి పి ఎం కాంగ్రెస్ పార్టీతో జత కట్టారు.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల ను గతములో ఇచ్చాము.వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చాము .100 రోజుల్లో అనేక పనులు చేసి మంచి పేరు తెచుకున్నాము అన్నారు.. 15 ఆగస్టు లోపల రెండు లక్షల రుణమాఫీ చేసి మీ యొక్క ఋణ తీర్చుకుంటాం అని రామప్ప శివుడి సాక్షిగా చెప్తున్నా లేకుంటే ఈ ప్రభుత్వం ఉండి లాభం లేదు అని అన్నారు...ఎద్దు ఏడ్చిన ఎవ్సం ,రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదు .అలాంటి రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ,మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ,ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి ,చెరుకు సుధాకర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్ ,చాడ వెంకటరెడ్డి ,కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ,హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.





## ఘనంగా ఎల్లమ్మ తల్లి పట్నాలు

సుల్తానాబాద్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి ) పద్మశాలీల ఎల్లమ్మ పట్నాలు మండల కేంద్రంలోని పూసాల లో ఉగ్రూతలూగించాయి అంగరంగ వైభవంగా ఉదయం మైసమ్మ తల్లిని నెలకొల్పి ఎల్లమ్మ తల్లి ఆలయం ముందు బైండ్ల పూజారులు పట్నం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు పెగడ వంశీయులు కనుల పండుగగా వేడుకలు నిర్వహించడంతో అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఎల్లమ్మ తల్లి వేడుకలను తిలకించి పునీతులయ్యారు పెగడ వంశీయుల ఆరాధ్య దైవం అయిన ఎల్లమ్మ తల్లి పట్నాల కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల వేడుకలలో చివరి రోజు నూతన వస్త్రాలు ధరించి అమ్మవారిని కొలిచారు అనంతరం ఓడి బియ్యం పోసి వేడుకలను పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తులు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు నీతి నిజాయితీతో ఓటు వేయాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్**



గోదావరిఖని, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఓటరు నీతిగా,నిర్భీతిగా , నిజాయితీగా ఓటు వేయాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి హెచ్ శ్రీ కాంత్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గోదావరి ఖని బస్ స్టాండ్ వద్ద స్వీప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ సూపర్వైజర్ అశోక్, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ విష్ణు ప్రియ ,నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో ఉత్తీర్ణత బాలికలదే హవా

మోడల్ స్కూల్ కే 10/10జి పి
ప్రవేట్ స్కూల్ కు 10/10జిపి

శంకరపట్నం,ప్రజజ్యోతి:శంకరపట్నం మండలం లో మోడల్ స్కూల్లో తాడికల్ గ్రామానికి చెందిన తాళ్ల నిఖిల 10/10 జిపి సాధించి మండల టాపర్ గా నిలిచారు మండలంలో ప్రవేట్ పాఠశాల లో కేశపట్నం గ్రామానికి చెందిన ముజామిల్ అహ్మద్ 10/10 జిపి సాధించి మండల్ టాపర్గా నిలిచారు 9.8 ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణతసాధించారు మిగతా విద్యార్థులు మామూలు ఉత్తీర్ణత సాధించారు ప్రభుత్వ మోడల్ స్కూల్ టాపర్గా నిలిచిన విద్యార్థిని ఉపాధ్యాయులు మండల ప్రజలు తదితరులు అభినందించారు





# బిఆర్ఎస్‌కు మరో షాక్

**బిజెపిలో చేరిన మాజీ జెడ్పిటిసి**
**గుర్రాల లావణ్య మల్లేశం**

సుల్తానాబాద్, 30(ప్రజా జ్యోతి): పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వైఖరి నచ్చక తెలంగాణ తొలి ఉద్యమ కారుడు కేసీఆర్ కు అత్యంత సన్నిహితంగా పార్టీ ఆవిర్భావం నుండి వెన్ను దన్నుగా నిలిచిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల లావణ్య మల్లేశం, తన అనుచరులతో కలిసి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరగా, వారికి బండి సంజయ్ పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. సోమవారం బీ ఆర్ఎస్ సీనియర్ నేత పార్టీ మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు పార్టీలో జరుగుతున్న తీరుపై పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పై పలు ఆసక్తికర ఆరోపణలు చేసి రాజీనామా చేసి ఒక్కరోజు గడవక ముందే తిరిగి పెద్దపల్లి నియోజకవర్గంలో ముదిరాజు నాయకునిగా బలమైన బీసీ వర్గం నేతగా గుర్తింపు పొందిన గుర్రాల లావణ్య మల్లేశం అదే రీతిలో దాసరి మనోహర్ రెడ్డి పై అతని వ్యవహార శైలిపై నచ్చక పార్టీని వీడి బిజెపిలో చేరడంపై సర్వత్ర చర్చనీ యాం సం అయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బీ ఆర్ ఎస్ పార్టీ రోజురోజుకు పెద్దపల్లి నియోజకవర్గంలో ఖాళీ అవుతుందనే సాంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే సుల్తానాబాద్ మండలంలో బీ ఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, గుర్రాల లావణ్య మల్లేశం బిజెపిలో చేరడం ఆనవాయతి అయింది. ఇకపోతే పూసాల గ్రామానికి చెందిన పురం ప్రేమ్ చందర్ రావు ఏ పార్టీలో చేరుతారు అన్నది ప్రకటించలేదు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల లావణ్య మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రారంభంలో పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ కు చేదోడు వాదోడుగా ఉండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు ఉన్నా, 10 సంవత్సరాలు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలు పొందిన దాసరి మనోహర్ రెడ్డి గుర్తింపు ఇవ్వకపోగా మా యొక్క ఆర్థిక వ్యాపార రంగంలో ఎదగకుండా అడ్డుకున్నాడని అయినా కానీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి పనిచేశామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో గుర్తింపు లేకనే వేరే పార్టీలోకి వెళ్లాల్సి వస్తుందని స్పష్టం చేశారు. గుర్రాల లావణ్య మల్లేశం వెంట మాజీ ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోలు లక్ష్మణ్, ముదిరాజ్ జిల్లా నాయకులు మంగలి పల్లి వినోద్, భాష వేణి భాను ప్రకాష్, కంకటి నరేష్, దాసరి రాజమల్లు, కొలకాని నరసయ్య, ఈర్ల శ్రీనివాస్, బండారి నరేందర్, బండి శంకరయ్య, నేదూరి కొమురయ్య, శంకర్, ప్రభాకర్, చొప్పరి మధురయ్య, సుతారి రమేష్, మహేష్, కంకటి రాజా రామ్, చొప్పరి అంజయ్య, జెట్టి బాలయ్య, జడగల రాజయ్య, మేడి రాజయ్య, దుర్మట్ల వీరన్న, మేకల రాజ కొమురయ్య, నేదూరి రాజేశం, సంకరి భూమన్న, బోయిని శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, తో పాటు దాదాపు 150 మంది ముదిరాజ్ సంఘం నాయకులు బిజెపి పార్టీలో చేరారు. వీరందరికీ బండి సంజయ్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.





# నిరంతర శ్రామికుడు బండి సంజయ్ ఆశీర్వదించండి

**జిల్లా అధ్యక్షులు గంగిడి కృష్ణారెడ్డి**

శంకరపట్నం,ప్రజజ్యోతి: మండల పరిధిలో కొత్తగట్టు గ్రామంలో ఈ 85, 88 బూత్ లొ ప్రచారం చేయడం ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధిహామీ కార్మికులకు నరేంద్ర మోడీ చేసినటువంటి సంక్షేమ పథకాలు ఇంటింటికీ ఉచితబియ్యం ఇంటింటికీ మరుగుదొడ్లు కరోనా సమయం లో అందరికి ఉచిత వ్యాక్సిన్ వైకుంఠ దామలు నర్సరీ డంపింగ్ యార్డు ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచుతూ గ్రామాల్లో సీసీ రోడ్డు గ్రామాల అభివృంది కీ నరేంద్ర మోడీ సహకరించారు మన కరీం నగర్ పార్లమెంటు సభ్యులు బండిసంజయ్ కుమార్ మళ్ళీ రొండో సారి కరీం నగర్ పార్లమెంట్ అభ్యర్థిగాఅధిక మెజార్టీ గెలిపించాలని కమలం పువ్వు



గుర్తుకు ఓటు వెయ్యాల్ని మాట్లాడుతు భారత ప్రధానిగా నరేంద్ర మోడీ కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బండి సంజయ్ గెలిపించుటకు భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని కొత్త గట్టు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ ఎంపిగా బండి సంజయ్ గారు చేసిన అభివృద్ధి మరియు స్వచ్ఛంద కార్యక్రమాలపై వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షులు ఏనుగుల అనీల్ మండల ఇన్చార్జి దేవేందర్ గారు శక్తీ కేంద్ర ఇంఛార్జి సుధా గోని శ్రీనివాస్ గౌడ్ బూత్ అధ్యక్షులు కోరేం ఆదిరెడ్డి రామగిరి సంపత్ జిల్లా కిసాన్ మో ర్చ కార్య వర్గ సభ్యులు ఉమెంట్లల ఇంద్రా సేన రెడ్డి మడుగులా వెంకట్రెడ్డి BJYM మండల. ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డి నల్ల రజిరెడ్డి బోడ అనీల్ అంబల సరేశ్ నల్ల జాయపల్ రెడ్డి ఎల్కపల్లి బిక్షపతి మల్కనూరు సాయి పల్లె హరికృష్ణరెడ్డి తీగల శ్రావణ్ గౌడ్ తదితరులు .పాల్గొన్నారు

# మోడీ గెలిస్తే బ్రిటీష్ పాలనే

**ఏం చేశాడని కొప్పులకు ఓటు వేయాలి**
**భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి**
**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

గోదావరిఖని, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్న బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం,సిఐటియు నాయకులు రాజారెడ్డి తో కలిసి మాట్లాడారు. పదేళ్ల పాటు మోడీ సర్కార్ దేశానికి,దేశ ప్రజలకు ఏమి చేయలేదని ఆరోపించారు. ప్రైవేటీకరణ పేరుతో అదాని,అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచిపెట్టారని ఆక్షేపించారు. ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ రైతులను, దేశాన్ని తాకట్టు పెట్టేందుకు కుట్ర చేస్తున్నాడని ,రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాడని, రిజర్వేషన్లు రద్దు చేసేందుకు సన్నహాలు చేస్తున్నాడని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై ఈడి ,సిబిఐ దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నాడని అవసరమైతే జైలుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ మూడోసారి ప్రధాని అయితే రష్యా మాదిరి గా రాష్ట్రపతి పాలన తీసుకొచ్చేందుకు పావులు కదుపుతున్నాడని, బ్రిటిష్ పాలన కొనసాగించేందుకు తహతహ



లాడుతున్నాడని మండిపడ్డారు. టిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంతానికి ఏం చేశాడని ఓటు వేయాలని ప్రశ్నించారు. పదేళ్లపాటు మంత్రిగా ఉన్న కొప్పుల ఒక్కరోజు కూడా కార్మికులను కలవలేదని, బొగ్గు బావులను సందర్శించలేదని, కార్మికుల సమస్యలు తెలుసుకోలేదని ఆక్షేపించారు. ఓసిపి5 ఏర్పాటుతో ఈ ప్రాంతాన్ని బొందల గడ్డగా మారిస్తే ఒక్కరోజు కూడా స్పందించలేదని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఉద్యోగాలు అమ్ముకుంటే నోరు మెదపలేదన్నారు. బిజెపి ,బి ఆర్ ఎస్ ఒక్కటేనని ఇంతకాలం మోడీకి బానిసగా ఉన్న కేసీఆర్ ఇప్పుడు కూతురు కోసం వ్యతిరేకిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెండు పార్టీల నిజస్వరూపాన్ని తెలుసుకొని ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు యాకయ్య,కుమారస్వామి, మహేశ్వరి పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశం సుభిక్షం

**అన్ని వర్గాలకు అందుతోన్న సంక్షేమ ఫలాలు**
**దేశవ్యాప్తంగా వికసిస్తున్న**
**కమలం బిజెపి శ్రేణులకు**
**అడుగడుగునా జననీరాజనం**
**మండుటెండలోను రామగుండం**
**నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్**
**కందుల సంధ్యారాణి విస్తృత ప్రచారం**





జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 30:భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాలలో విజయ పథాన దూసుకుపోతోందని రామగుండం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. పెద్ద పల్లి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ విజయాన్ని కాంక్షిస్తూ రామగుండం నియోజక వర్గం పరిధిలోని అంతర్గాం మండల కేంద్రం తో పాటు, పాలకుర్తి బసంత నగర్ ప్రాంతాలలో కందు ల సంధ్యా రాణి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు చేపట్టిన ర్యాలీకి, ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. మోడీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గోమాస శ్రీనివాస్ ను ఎంపీ గా అఖండ మెజారిటీతో గెలిపించాలని రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఓటర్లను అభ్యర్థించారు. కార్మిక , కర్షక, యువత, మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రధాని మోడీ అందించిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడ్డాయని సంధ్యారాణి వివరించారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ ప్రధానిగా పాలన కొన సాగాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించడం ద్వారా దేశాభివృద్ధికి మన వంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ లు వ్యాపార దుకాణాలలోని వర్తకులను కలిసి బిజెపికి ఓటు వేయాలంటూ కోరారు. అలాగే ఇంటింటా ఓటర్లను కలిసి మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఓవైపు దేశాభివృద్ధి, మరో వైపు దేశభద్రత ఒక్క మోడీతోనే సాధ్యమని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా బిజెపి శ్రేణులు చేపట్టిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గా మరియు పాలకుర్తి మండలాల అధ్యక్షులు బాణాల స్వామి, మామిడాల శ్రీనివాస్ ,మాడ ప్రభాకర్ రెడ్డి,తమ్మనవేని మల్లేష్,బాలసాని సత్తయ్య గౌడ్,పాత దేవేందర్,తిరుపతి,కుడుక రాజయ్య, కడారి నర్సయ్య,మల్లేషం,కొమురయ్య,గండికోట కుమార్,రామన్న,చిన్నన్న,ఊర వెంకటేష్,పద్మ,కవిత,శంకరయ్య రాజశేఖర్,గొర్రె శీను,సుదర్శన్,బోడకుంట మల్లేష్,వేల్పుల శ్రీధర్,దుర్గం రామకృష్ణ,పైడిపల్లి విజయ్,మార్త అజయ్, వెంకటేష్,సింగారం శ్రీకాంత్,రాజ గౌడ్, మహేష్, వేముల రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తికి 5 సంవత్సరాల జైలు శిక్ష

## రూ. 2000 రూపాయల జరిమానా

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య అనే వ్యక్తి మృతికి కారణం అయిన రంగు నాగరాజు అనే వ్యక్తికి సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత 05 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు రూ. 2000 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య ఇంటి వద్ద అదే గ్రామానికి చెందిన రంగు నాగరాజు 2020 జులై 27 న పెంపుడు కుక్క, అంజయ్య ఇంటి ముందట మూత్ర విసర్జన చేయడంతో బొమ్మెర అంజయ్య అభ్యంతరం వ్యక్తం చేయగా ఇరువురి మధ్య గొడవ జరిగి దీంతో అగ్రహించిన నాగరాజు అంజయ్యపై దాడి చేయగా స్పృహ కోల్పోయాడు.అప్పటికే గుండె జబ్బుతో బాధ పడుతున్న అంజయ్యని ఆసుపత్రికి తరలిస్తుండగా దారి మధ్యలో చనిపోయాడు. దీంతో అంజయ్య కుమారుడు భీంచంద్ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ. వెంకటకృష్ణ కేసు నమోదు చేసి ,అప్పటి సీ.ఐ బన్సిలాల్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించగా అప్పటి,ప్రస్తుతం సీఎంఎస్ లు శ్రీకాంత్, రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుళ్లు శ్రీనివాస్, సిఎంఎస్. కానిస్టేబుల్ నరేందర్ లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశ పెట్టారు.పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో రంగు నాగరాజుకు 05 సంవత్సరాల జైలు శిక్ష ,2000 రూపాయల జరిమానా విధించినట్లు ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఐఏయూవైఎస్ఏ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు టీ- షర్ట్స్ పంపిణీ



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) ఎస్.పి.మ్యాస్ట్రో వారు స్థాపించిన ఇంటర్నేషనల్ ఓమౌజయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యాలలో భాగంగా యువత శారీరక, మానసిక దృఢత్వం తో జీవించాలని, దానికోసం నిరంతరం యువతను క్రీడలలో ప్రోత్సహించడంలో ఐఏయూవైఎస్ఏ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు తిరుమల రిషి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం వెంకటాపురం గ్రామ యువత నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా మంగళవారం ఫైనల్ మ్యాచ్ లో విజేతలకు మరియు రెండవ స్థానంలో నిలిచిన రెండు జట్టు సభ్యులకు టి షర్ట్స్, జ్ఞాపికలు బ్యాట్ లను ప్రోత్సాహకంగా ది సెలబ్రేటింగ్ పాత్ అఫ్ ఎన్లైటన్మెంట్ సంస్థ ప్రతినిధులు శ్రీ పరమో బ్రహ్మశాస్త్రజ్ఞ, శ్రీ పరమో త్రిగునాత్మక సిద్ధ కలిసి ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు తిరుమల రిషి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏయూవైఎస్ఏ కోర్ టీం సభ్యులు హుస్సేన్ బాషా, వంశీ, టోర్నమెంట్ నిర్వాహకులు రాజేందర్, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం పదిలో వందశాతం ఉత్తీర్ణత



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి ) : పదవ తరగతి పరీక్షల్లో పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ కె విద్యాసాగర్ మంగళవారం తెలిపారు. 56 కు 56 మంది విద్యార్థులుఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ఒల్లాడపు జేమ్స్ 9.5 జీ పీ ఏ. పొందాడని తెలిపారు. ఒల్లాడపు జేమ్స్ పెద్దాపూర్ క్యాంపు గురుకుల విద్యాలయములో 5 వ తరగతిలో ప్రవేశము పొందాడని, అన్ని విషయాల్లో ప్రతిభ చూపాడని, అమ్మ మారియా,నాన్న దేవానందంలు వ్యవసాయం చేస్తారనివివరించారు.వందశాతముతో ఉత్తీర్ణులయిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె విద్యాసాగర్, సహాయ ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి,ప్రముఖ పద్యకవి అంతర్జాతీయ సాహిత్య వ్యాఖ్యాత,సంస్కృతోపన్యాసకులు బి. వెంకట్ కవి, ఉపాధ్యాయులు – నిర్మల, సరిత, ప్రశాంతి, దీప్తి, కిషోర్, షణ్ముఖీ, మధు,రాజ్యలక్ష్మి, కృష్ణబాబు,మధునయ్య, సుధాకర్, తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.



## జీవన్ రెడ్డికి మద్దతుగా గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం

రాయికల్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): రాయికల్ మండల్ అయోధ్య గ్రామంలో గౌడ సంఘం సభ్యులు నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకుల అద్వర్యంలో గౌడ సంఘం నాయకులు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. జీవన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న గొప్ప వ్యక్తి అని అలాంటి నాయకుడని తప్పకుండ గెలిపించుకోవలసిన బాధ్యత మా అందరిపై ఉందని పలువురు గౌడ సంఘం నాయకులు కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ కండువాలు కప్పుకొని ఇంటింటా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సింగం భాస్కర్, పడాల శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు బండారి లక్ష్మీరాజం, బుర్ర ఎల్లగౌడ్, నెరేళ్ల లక్ష్మీరాజం, బండారి గంగయ్య, బత్తిని మహేష్, బుర్ర గంగారాం, బత్తిని కొమురయ్య, గుర్రం గంగారాం, బండారి శేఖర్, గుర్రం మనోజ్, బుర్ర నారాయణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## ఫిషర్మెన్ మండలాధ్యక్షుడికి సన్మానం



కథలాపూర్, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కథలాపూర్ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన దొప్పల రాజును సిరికొండ గంగపుత్ర సొసైటీ సంగ సభ్యులు సన్మానించారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్ర సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సొసైటీ, సంగ సభ్యులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా బిజెపి ఇంటింటి ప్రచారం



కథలాపూర్, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి): మండలంలోని సిరికొండ గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి బండి సంజయ్ కు మద్దతుగా 54వ బూత్ స్థాయి కమిటీ ఆధ్వర్యంలో గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బిజేపి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూడోసారి మోడీ ప్రధాని కావడం, కరీంనగర్ లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో 54 అధ్యక్షులు కోడిపెల్లి అనిల్ రెడ్డి , బాలరాజు, విజయ్, మధు, రూపేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఆవు మృతి



కథలాపూర్, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి): విద్యుధాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని తాండ్రియాల శివారులో మంగళవారం. రుద్రంగి మండలం మనాల తండాకు చెందిన డేగవత్ హెమ్లకు చెందిన ఆవులను కథలాపూర్ మండలం తాండ్రియాలకు మేత కోసం ఆవులతో వలస వచ్చారు. ఈక్రమంలో తాండ్రియాలలో ఓ వ్యవసాయ పొలంలో ఆవు మేత మేస్తుండగా.. పొలంలో కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆవు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ దాదాపు రూ.40వేలు ఉంటుందని, ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని బాధితుడు హెమ్ల ప్రభుత్వాన్ని కోరారు.

## బ్లడ్ బ్యాంకుకు వెళ్లి ప్లేట్లెట్స్ అందించిన ఉదయ్ కుమార్



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి) : అత్యవసర సమయంలో 14 సంవత్సరాల బాబుకు బి పాజిటివ్ ప్లేట్లెట్స్ కావాలని స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ శాశ్వత రక్తదాత ఉదయ్ కుమార్ ని సంప్రదించగా తానే స్వయంగా వెళ్లి బ్లడ్ బ్యాంకులో ప్లేట్లెట్స్ అందించడం జరిగింది. అలాగే ఇంకో ఇద్దరినీ మోటివేట్ చేసి ప్లేట్లెట్స్ ఇప్పించడం జరిగింది. స్నేహాలయా ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించిఅభినందనలు తెలియజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో కోట కిరణ్ కుమార్, బండారి ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘర్ ఘర్ బీజేపీ అభియాన్ మహాజన్ సంపర్క్ కార్యక్రమం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి) : ఇంటికి ప్రతిఒక్క ఓటరిని కలిసేలా మెట్ పల్లి పట్టణంలో చైతన్య నగర్ లో మంగళవారం పలు బూతులలో 195, 200 బూతుల లో బిజెపి సీనియర్ నాయకులు చుక్కేందర్ గౌడ్, బూత్ అధ్యక్షులు చెట్లపల్లి మీనా, ఎలిమి ప్రదీప్, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్తూ నరేంద్ర మోడీ మన చేసిన అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ లబార్థి యోజన కింద లబ్ది పొందిన లబ్ధిదారులను కలుస్తూ,కొత్త ఓటర్లను కలుస్తూ బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ గారు 370 ఆర్టికల్ అయోధ్య రామ మందిరం, సిఏఏ ఎన్ ఆర్ సి దేశ భద్రత, ఈ దేశంలో పేద వర్గాలకు కడుపు నిండా అన్నం, చేతినిండాపనిఉండడానికి గూడు ముఖ్యంగా బిజెపి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బూతు మెంబర్స్ లక్ష్మి సరోజ, వాణి, సరస్వతి, లత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయం

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**కరోనా, వరదలు వంటి క్లిష్ట సమయాల్లో అద్భుతమైన సేవలందించారు**
**పెద్దపల్లి పురపాలక సిబ్బంది పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్–30: 33 సంవత్సరాలుగా ప్రజలకు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని పదవి విరమణ పొందుతున్న సిబ్బందిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పురపాలకసంఘం కార్యాలయంలో నిర్వహించిన పారిశుధ్య సిబ్బంది కల్వల సాయిలు, ఎలక్ట్రీషియన్ సిహెచ్. రామచంద్రం పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసేందుకు మనమంతా ఉద్యోగాలలో చేరామని, ప్రభుత్వ ఉద్యోగంలో చిన్న,పెద్ద అంటూ తేడా ఏమీ ఉండదని, ప్రతి ఒక్కరం ప్రభుత్వం కేటాయించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. పురపాలక శాఖ, పారిశుధ్య సిబ్బంది సేవలు ఒక రోజు లేకపోయినా చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయని, నిరంతరం ప్రజలకు సేవలు అందించడంలో పారిశుధ్య సిబ్బంది ముందు ఉంటారన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో చనిపోయిన మనుషుల శవాలను తాకేందుకు కుటుంబ సభ్యులు కూడా భయ భ్రాంతులకు గురైనప్పుడు ధైర్యంగా పారిశుధ్య సిబ్బంది మరణించిన వారికి అంతిమ కార్యక్రమాలను జరిపించారని, అదే విధంగా వరదల సమయంలో నిరంతరాయం శ్రమించి ప్రజలకు సేవలు అందించారని కలెక్టర్ గుర్తు చేశారు.పారిశుధ్య సిబ్బంది అద్భుతంగా పనిచేస్తున్నప్పటికీ మనం వారిని అధికంగా గుర్తించమని, పెద్దపల్లి ప్రాంతంలో గత 33 సంవత్సరాలుగా పారిశుధ్య సిబ్బందిగా కె. సాయిలు, ఎలక్ట్రీషియన్ సిహెచ్ రామచంద్రం అద్భుతమైన సేవలు అందించారని, అనేక మంది ప్రజలకు రోగాలు రాకుండా నియంత్రించారని, వారు చేసిన కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. నేటితో పదవీ కాలం పూర్తిచేసుకొని పదవి విరమణ పొందుతున్న పురపాలక సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం గడపాలని, అదేవిధంగా పెద్దపల్లి పురపాలక సంఘానికి తమ అనుభవాన్ని వినియోగిస్తూ అవసరమైనప్పుడు సలహాలు, సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, పారిశుధ్య ఇన్స్పెక్టర్ రామ్మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, సంబంధిత అధికారులు, పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎండ తీవ్రత వలన విష జ్వరాలు ప్రబలుతున్నాయి జాగ్రత్త

**మైదా బండలో హెల్త్ క్యాంపు నిర్వహణ మండల ప్రజలకు పలు సూచనలు**
**డాక్టర్ అమరేందర్ రావు**



ముత్తారం ఏప్రిల్ ,30 (ప్రజా జ్యోతి) మంగళవారం రోజు మండలంలోని మైదా బండ గ్రామంలో జ్వరాలు ఎక్కువగా వస్తుండడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు తన యొక్క వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది ఈ హెల్త్ క్యాంపులో 61మందికి పరీక్షలు నిర్వహించరు కొంతమందికి దాదాపు 20 మందికి రక్తపరీక్షలు కోసం బ్లడ్ శాంపిల్ సేకరించి పెద్దపల్లికి పంపించినట్లు వారు తెలిపారు. గ్రామంలోని వారందరికీ బిపి షుగర్ ఉన్న వారికి షుగర్ టెస్ట్ నిర్వహించి మందులు పంపిణీ చేస్తూ జనరల్ గా జ్వరాలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను పరీక్ష చేసి డాక్టర్ అమరేందర్ పలు సూచనలు చేశారు మండలంలోని ప్రజలు పరిసరాల పరిశుభ్రత సక్రమంగా నిర్వహించుకోవాలని ఎండలో తిరగకూడదని ఉపాధి పనులకు వెళ్లే కూలీలు ORS ప్యాకెట్లు త్రాగాలని పొద్దున్నే వెళ్లి ఎండగాక ముందు రావాలని వెళ్లే ముందు తెల్లని లూజ్ ఉండే బట్టలు ధరించాలని తలకు తెల్లని టవల్ కట్టుకోవాలని ఎండలో ఎక్కువ సేపు నిల్చకూడదని వడదెబ్బ గురించి వారికి ముఖ్యమైన సమాచారాలు ఇస్తూ ఆరోగ్య విద్య బోధన చేసి అందరికీ మందులు పంపిణీ చేయడం జరిగినది దీనిలో వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు పబ్లిక్ హెల్త్ నర్స్ లలితాదేవి ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మి ఆరోగ్య పర్యవేక్షకులు శోభ రాణి ఆశా కార్యకర్తలు కల్పన శశికళ రజిత మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

# పదవ తరగతి ఫలితాల్లో పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



ప్రజాజ్యోతి,కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.పారమిత స్టేట్ సిలబస్ కేవలం పారమిత ఉన్నత పాఠశాలలోనే ఉన్నది. ఈ ఫలితాలు కేవలం పారమితకు సంబంధించిన ఒకే పాఠశాలది. మొత్తం 210 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 24 మంది విద్యార్థులు 10 జి.పి.ఏ, 20 మంది విద్యార్థులు 9.8 జి.పి.ఏలు సాధించారు. 210 మంది విద్యార్థులల్లో 37 శాతం విద్యార్థులు 9.5 జీ.పి.ఏ.,61 శాతం విద్యార్థులు 9 ఆపై జీ.పి.ఏ., 85 శాతం విద్యార్థులు 8 జీ.పి.ఏలు సాధించారు. ఆంగ్ల భాషలో 9 ఆపైన జీ.పి.ఏలు 88 శాతం మంది విద్యార్థులు సాధించి ఆశ్చర్యకరమైన అత్యుత్తమ ఫలితాలను సాధించారు.పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చి దిద్దడం జరుగును. ఈ పద్ధతిలో ఎక్కడా కూడా గ్రేడులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా ॥ ఇ. ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత ప్రసాద్, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు. ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యా యులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ ఉపాధ్యాయలు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు చైర్మన్ డా.ఇ. ప్రసాద్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ బండి సంజయ్ కు వినతి పత్రం అందజేత



గన్నేరువరం ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) : గన్నేరువరం నుండి కరీంనగర్ కు మానేరు నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కరీంనగర్ మాజీ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్, ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి, ఇల్లంతకుంట,గన్నేరువరంమండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందన్నారు. మూడు మండలాల ప్రజల సౌకర్యార్థంకొరకుబ్రిడ్జిఏర్పాటుచేపడతామని గత పార్లమెంట్ ఎన్నికలో మాజీ ఎంపీ బండి సంజయ్ కుమార్ మండల కేంద్రంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు . దీనిపై బండి సంజయ్ సానుకూలంగా స్పందించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్రూవల్ ఇవ్వలేదని అప్రూవల్ ఇస్తే బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వాళ్ళమని బండి సంజయ్ తెలిపారని అన్నారు. ఎలక్షన్ కోడు ముగియగానే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి సాంక్షన్ చేస్తామన్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఉపాధ్యక్షులు పుల్లల జగన్, ప్రధాన కార్యదర్శిలు పుల్లల రాము, బామండ్ల రవీందర్ బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, కార్యదర్శి గుండా వెంకటేష్, ఘర్షకుర్తి ప్రవీణ్, దుగ్గల వెంకటేష్, మాసం అంజనేయులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం

**ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు**
**పకడ్బందీగా ఏర్పాట్లు**
**పోటీలో 28 మంది అభ్యర్థులు**
**ఆ మేరకు ఈవీఎంలను అదనంగా సమకూరుస్తాం**
**ఎన్నికల నిబంధనలు పాటించాలి**
**పోలింగ్ స్టేషన్లల్లో**
**అన్ని వసతులు కల్పిస్తాం**
**మే 3 నుంచి హోమ్ ఓటింగ్ ప్రారంభం**
**నాలుగు రోజుల పాటు ప్రక్రియ**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






కరీంనగర్, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంటు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. దీనికి ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు అమిత్ కటారియా (ఐఏఎస్ అధికారి), అశ్వినీ కుమార్ పాండే హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 17,97,150 ఓటర్లు ఉన్నారని, ఇందులో మహిళలు 9,19, 565 మంది, పురుషులు 8,77,484 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు మొత్తం 28 మంది పోటీలో ఉన్నారని చెప్పారు. ఎక్కువమంది పోటీలో ఉన్న దృష్ట్యా ఈ మేరకు అదనంగా ఈవీఎంలు అవసరమని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్లను అవసరమైన మేరకు అదనంగా అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. హుజురాబాద్ ఎన్నికల్లో వాడిన 612 ఈవీఎంలను కూడా తెప్పిస్తున్నామని చెప్పారు. వీటితో పాటు 680 ఈవీఎంలను కూడా వాడుతామని పేర్కొన్నారు. 2194 పోలింగ్ స్టేషన్లకు అవసరమైన ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ను రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉంచుతామని వెల్లడించారు. ఓటర్లందరికీ ఓటరు స్లిప్పులను అందిస్తామని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు 10, 20 క్లస్టర్ బూతులకు ఒక ఏజెంట్ ను నియమించుకోవాలని రాజకీయ పార్టీల నేతలకు సూచించారు. 90 వేల ఓటర్ గుర్తింపు కార్డులను పోస్ట్ ద్వారా పంపించామని తెలిపారు. 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, 40 శాతం డిజబులిటీ ఉన్న దివ్యాంగులకు హోం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. హోమ్ ఓటింగ్ కార్యక్రమం మే 3 నుంచి ఆరో తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ఇంటికి వచ్చి ఓటు వేయిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా నాలుగు రోజుల్లో ఎవరైనా తప్పిపోయిన వారు ఉంటే 8వ తేదీన తిరిగి వారికి ఓటింగ్ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. ఇది ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఛాన్స్ ఉంటుందని పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో 41 వేలమంది పిడబ్ల్యూడి ఓటర్స్ ఉన్నారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వయోవృద్ధులు 591 మంది, దివ్యాంగులు 1010, ఎసెన్షియల్ సర్వీసెస్ సిబ్బంది 24, పోలింగ్ అధికారులు, సిబ్బంది 8162 మంది, పోలీస్ సిబ్బంది 4057, అదనపు సిబ్బంది 1400 మంది మొత్తం 15,250 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యక ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. తనగర్ జిల్లాకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కరీంనగర్ లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పార్లమెంట్ పరిధిలో 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇక్కడ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. మొత్తం 2194 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, 1590 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తామని తెలిపారు. 856 పోలింగ్ స్టేషన్లల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రత్యేక నిఘా ద్వారా ఎన్నికలు సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్లను కరీంనగర్లో ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను కరీంనగర్ లోని అంబేద్కర్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ మహిళ (ఎస్సీ) కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. హుజరాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, వేములవాడ ప్రభుత్వ హైస్కూల్ లో, సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో, హుస్నాబాద్ మోడల్ స్కూల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు, విద్యుత్తు నీడ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. సివిజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంట వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నగదుతో పాటు ఓటర్లను ప్రలోభపెట్టే సామాగ్రి తరలించకుండా 15 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఎప్పటికప్పుడు సిబ్బందిచే తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికలను మరింత ప్రశాంతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను పాటించాలని, వాటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఏర్పాట్లు బాగున్నాయ్...**

**ఎన్నికల సాధారణ పరిశీలకులు**
**అమిత్ కటారియా**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం పార్లమెంటు ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు ఏర్పాట్లు చేస్తున్నారని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా సంతృప్తి వ్యక్తం చేశారు. ఏర్పాట్లు చాలా బాగున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై ఏ సమయంలోనైనా తనను ఫోన్లో సంప్రదించవచ్చని, లేదా నేరుగానైనా కలువవచ్చని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం కరీంనగర్లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో సాయంత్రం నాలుగు నుంచి ఐదు మధ్యలో అందుబాటులో ఉంటానని చెప్పారు. 9177435833 తన మొబైల్ నంబర్ కు ఫిర్యాదులపై సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు.

**ఎన్నికల వ్యయంపై ఫిర్యాదు చేయవచ్చు..**
**వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే**

అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన ఏమైనా ఫిర్యాదులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికల పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే సూచించారు. ప్రతి రోజు సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకు కరీంనగర్ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎవరైనా నేరుగా గాని ఫోన్లో గాని ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. 9032659531 తన మొబైల్ నెంబర్ కు ఏ సమయంలో అయినా కాల్ చేయవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎక్కడ ఉల్లంఘన జరిగిన తమకు సమాచారం ఇవ్వవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీఓ కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మడుపు మోహన్, జి కొమురయ్య, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బిజెపి నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, ఎంఐఎం నేత అబ్బాస్ షమీ, సిపిఐ ఎం ప్రతినిధి నరేష్ పటేల్, ఎంపీ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.



**కరాటేలో అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్ట్ సాధించిన మెట్ పల్లి కరాటే విద్యార్థులు**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి) : అంతర్జాతీయ జపాన్ కరాటే బ్రౌన్ బెల్ట్ కు జె.కె.ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల నుండి 18 మంది ఎంపికైనా విద్యార్థులలో మెట్ పల్లి మండల కేంద్రానికి చెందిన 15 మంది కరాటే విద్యార్థులకు 29న జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన శిక్షకులు, ప్రధాన పరీక్షా నిర్వకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించినా బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బెల్టులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన శిక్షకులు వంశినాయుడు, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాసునితో శ్రీదేవి, భూదేవిల కళ్యాణ మహోత్సవం యజ్ఞ చార్యులు చక్రపాణి మాధవచార్యుల అధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు కళ్యాణ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ వేడుకల అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు ఉదయం సుప్రభాత సేవ, నిత్య హోమం, కుంకుమ పూజ, స్వామి వారిని ఎదుర్కోలు,పుష్ప యాగం, సప్త వరణ పూజ రుద్వానా బలి, ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు దొంతుల శ్యామల తుకారం, ఆలయ అర్చకులు దివాకర చార్యులు, ప్రవీణ్ శర్మ, మోహన్ శర్మ, అన్వేష్ చార్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గంగ పుత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరి లక్ష్మణ్ కి ఘన సన్మానం

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి) : నేడు జరగబోయే జనజాతర సభకు జన సమికరణ కోసం వచ్చన ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాష ఘనంగా సన్మానించారు. పట్టణంలోని టిపిసిసి డెలికేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ స్టేట్ కోనేటర్ సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా కోనేటర్ కూన రాకేష్ , యూత్ కాంగ్రెస్ నాయకులు బైరి శ్రీకాంత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతు ఇవ్వాలని ఇంటింట ప్రకారం బిజెపి నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని 18 వ వార్డులో బిజెపి కోరుట్ల కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ల ఆధ్వర్యంలో మూడోసారి ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీని భారీ ఎత్తున గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుఖేందర్ గౌడ్ మాట్లాడుతూ దేశ భద్రతకు దేశ అభివృద్ధికి బిజెపికి ఓటు వేసి దేశాభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిజెపి నాయకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పదిలో మెరిసిన ముత్యం

### ఆక్స్ ఫోర్డ్ సైనిక్ హై స్కూల్ సత్తా



సిరిసిల్ల, ఎప్రిల్ 30, (ప్రజాజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో ఆక్స్ ఫోర్డ్ సైనిక్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల ప్రేరణతో ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. అత్యధిక గ్రేడులు సాధించి అందరితో 'ఔరా' అనిపించారు. ఆక్స్ ఫోర్డ్ సైనిక్ హైస్కూల్ లో చిలుక సత్యనారాయణ కావ్య దంపతులకు చెందిన అనుష్క అనే విద్యార్థిని 10 జిపిఏకు అత్యధికంగా 10 జిపిఏ పాయింట్లు సాధించి ప్రతిభ చాటింది. 10 జీపీఏ సాధించిన విద్యార్థిని అనుష్కను రాజన్న సిరిసిల్ల జిల్లా డిఈఓ రమేష్ కుమార్ తో పాటు కరస్పాండెంట్ చిలుక కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ చిలుక పావని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## కాకతీయ పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : 2023-24విద్యా సంవత్సరంలో పదొవ తరగతి ఫలితాల్లో కాకతీయ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. 33 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 100 శాతము ఫలితాలు సాధించగా వారిలో సూర్య మణిదీప్ పటేల్, మెట్ట అశ్విత, వడ్లకొండ శ్రీవిన్య, వల్లాలహారికలు 10/10 GPA సాధించారు. అదేవిధంగా ఆర్ రాహుల్ 9.8 GPA, మని చరణ్ 9.7 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి, విద్యార్థులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి. స్రవంతి మరియు పావని లు పాల్గొన్నారు.



# సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తి చేయాలి

### పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
### ప్రింటింగ్ ప్రెస్ ను సందర్శించి పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను పరిశీలించిన పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి





పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -30: సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియను పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళ వారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ముద్రిస్తున్న ప్రింటింగ్ ప్రెస్ ను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, హోం ఓటింగ్ వినియోగించుకుంటున్న ఓటర్లు, ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకోనున్న అత్యవసర సేవల సిబ్బంది కోసం అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ముద్రించి వెంటనే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సహాయ రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరుగు తుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా జరుగుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం నిబంధనలు పాటిస్తూ అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పత్రంలో అభ్యర్థుల క్రమ సంఖ్య నిర్ణయించామని అన్నారు. ఈ పర్యటనలో రిటర్నింగ్ అధికారి వెంట తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎస్సి ఫలితాలలో సిద్ధార్థ విజయ బేరి



ప్రజాజ్యోతి, కరీంనగర్: సిద్ధార్థ విద్యా సంస్థలు ఎస్ఎస్సి విజయభేరి మ్రోగించారు. 32 మంది విద్యార్థులు 10 జిపిఏ 21 మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించగా, 176 మంది విద్యార్థులు 9 జిపిఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి పాఠశాల కీర్తిని నలుదిశల చాటారు. ఇందులో భగత్నగర్ క్యాంపస్ నుండి 101 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 10 జిపిఏ06గురు విద్యార్థులు 9.8 జిపిఏలు సాధించగా 67 మంది విద్యార్థులు 9 జిపిఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించారు. అదే విధంగా మంకమ్మతోట క్యాంపస్ నుండి 206 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 13 మంది విద్యార్థులు 10 , జిపిఏ 15 మంది విద్యార్థులు 9.8 జైపాలు సాధించగా, 109 మంది విద్యార్థులు 9 జిపిఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి విజయకేతనం ఎగురవేసారు. ఈ విద్యాసంవత్సరం మొత్తం 307 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 99 శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల పట్ల పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్రెడ్డి హర్షం వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా 10వ తరగతి ఫలితాలలో అటు మార్కుల యుగంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగా, జిపిఏలలోను అత్యున్నత ఫలితాలను సాధిస్తూ వస్తుందని, ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్రెడ్డి , విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై కళ ప్రదర్శన



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందం చే ఓటు హక్కు వినియోగం పై కళ ప్రదర్శన రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం సిరిసిల్ల పట్టణం లోని రాళ్లబావి వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు.ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహనను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై కళ ప్రదర్శనలు



సిరిసిల్ల, ఎప్రిల్ 30, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందం చే ఓటు హక్కు వినియోగంపై మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని రాళ్లబావి వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు. ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నాయకుల ఇంటింటి ప్రచారం



కోరుట్ల టౌన్, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరిస్తూ బిజేపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని 22వార్డులో కౌన్సిలర్ నరేష్ ఆధ్వర్యంలో 157,158,159 బూత్ స్థాయిలో బిజేపి సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఎంపీగా ధర్మపురి అరవింద్ ను గెలిపించాలని, కేంద్రంలో మూడోసారి బిజేపి మోడీ ప్రభుత్వం అధికారంలో రావాలని కోరుతూ ఓట్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ బిజేపి అధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ గణేష్, నాయకులు సుధవేణి మహేష్, సాగర్, రాజశేఖర్, నాగేంద్ర, మహిళ నాయకురాలు పద్మ, స్వప్న లత తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఫలితాల్లో వికసించిన కుసుమ రామయ్య కుసుమాలు

**100% ఉత్తీర్ణతతో చరిత్ర తిరగరాసిన కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల**

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)సిరిసిల్ల పట్టణంలో శివనగర్ కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో 100% ఉత్తీర్ణత సాధించారని, పదవ తరగతి పరీక్షకు హాజరైన వారు 110 మందికి గాను 110 మంది విద్యార్థినీ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపారు. 9.8 GPA సాధించిన విద్యార్థులు (04) . ఓ నవ్య శ్రీ 2. కే అక్షయ 3. ఏ అభిషేక్ 4. ఏ నందిని 9.7GPAసాధించిన విద్యార్థులు (06)1.సిహెచ్ చక్రధర్ 2.టి సందీప్ 3.పి అక్షయ 4.కే అఖిల్ 5.వై దినేష్ 6.ఎస్ తేజస్విని 9.5..GPA సాధించిన విద్యార్థులు (02)1. వి లోకేశ్వర్ 2.కే అక్షయ. గడిచిన 15 ఎండ్లలో 100% ఉత్తీర్ణత సాధించడం ఇదే మొదటిసారి. ప్రతి సంవత్సరం దాదాపుగా 100 నుండి 200 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఎప్పుడు కూడా 100% ఉత్తీర్ణత సాధించలేదు. ఈసారి 110 మంది విద్యార్థులకు గాను అందరూ ఉత్తీర్ణత సాధించడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపారు.

## పదవ తరగతిలో 96.32 శాతం ఉత్తీర్ణత

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రతినిధి), ఏప్రిల్ –30: పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలోని 96.32 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో 7716 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాశారని, వీరిలో 7432 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, 96.32 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో బాలురు 3874 మంది విద్యార్థులకు గాను 3688 మంది విద్యార్థులు (95.2 )శాతం, బాలికలు 3842 మందికి గాను 3744 మంది విద్యార్థులు (97.45) శాతం ఉత్తీర్ణత సాధించారని, పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా 8వ స్థానంలో నిలిచిందని, మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, పాఠ్యాంశాల బోధన ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేపీ పార్టీలో యువకుల చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన బండి సంజయ్**

రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 30, (ప్రజాజ్యోతి): వీర్నపల్లి మండలములోని వన్ పల్లి, గర్జనపల్లి గ్రామాల నుండి పలువురు యువకులు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు బండి సంజయ్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. దేవన్న, పర్శరాములు, కంచెర్ల, కేలోత్ గాంగ్యా నాయక్, జవర్ లాల్ దేశాయ్, గజన్ లాల్, సంతోష్, శ్రీహరి, నరహరి, బిక్షపతి, శ్రీధర్, రాజేష్, తిరుపతి, స్వామి, కృష్ణ, లింబా, నవీన్, సిరి, నాయక్, రమేష్ బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ ఉన్నారు.



# ఫలించిన జిల్లా కలెక్టర్ కృషి

**పదో తరగతి ఫెయిలైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**
**ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సాహం**
**95 మందికి 72 మంది ఉత్తీర్ణత**
**కలెక్టర్ పమేలా సత్పతి**
**విద్యాశాఖ అధికారులకు అభినందన**





కరీంనగర్, ఎప్రిల్ 30, (ప్రజాజ్యోతి): వారు పదో తరగతి పరీక్షలు రాశారు.. రెండు, మూడు సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు.. తర్వాత మళ్లీ పరీక్ష రాయాలనే ఆలోచన వారికి రాలేదు.. పరీక్ష ఫీజు కట్టలేక పోయారు.. ఏదో ఒక పని చేసుకుందాంలే అని ఊరుకున్నారు.. ఫీజు కట్టి పిల్లలు పాస్ చేయించి మంచి చదువులు చదివించాలనే ఆలోచన వారి తల్లిదండ్రులకు రాలేదు.. అలా రెండు, మూడు ఏండ్లు గడిచిపోయాయ్.. వారి అడ్రస్ లు కూడా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా పోయాయి. వారిపై గత అసెంబ్లీ ఎన్నికల ముందు పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దృష్టి పడింది. కనీసం పదో తరగతి పాసైనా ఏదో ఒక చిన్న ఉద్యోగం చేసుకొని ఉపాధి పొందుతారనే ఆలోచన జిల్లా కలెక్టర్ కు వచ్చింది. ఆలోచన వచ్చిందే తడువుగా విద్యార్థులను ఎలాగైనా కన్విన్స్ చేసి పరీక్షలు రాయించి పాస్ చేయించాలని సంకల్పించారు. ఈ మేరకు వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. విద్యార్థులు పరీక్షలు రాసేలా వారిని ఒప్పించారు. వివరాలు తెలుసుకొని పరీక్ష ఫీజు చెల్లించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు జిల్లాలో ఫెయిల్ అయిన 124 మంది వివరాలు సేకరించారు. వారందరూ పరీక్షలు రాసేలా ఫీజులు చెల్లించారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రత్యేకంగా ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పించారు. వారు ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వార్షిక పరీక్షలకు వారిని అన్ని విధాలా సిద్ధం చేశారు.. 124 మందిలో 95 మంది విద్యార్థులు కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్, హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్లో పరీక్షలు రాశారు. ఇందులో 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 40, బాలికలు 32 మంది పాసయ్యారు. 75.78 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించారు. దీంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కృషి ఫలించింది. కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం, ప్రత్యేక శ్రద్ధతో పదో తరగతిలో పాస్ అయ్యామని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ స్ఫూర్తితోనే మరింత ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### గ్రేట్ అచీవ్మెంట్

ఫెయిలైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించడం చాలా ఆనందంగా ఉంది. గ్రేట్ అచీవ్మెంట్.. ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను డీఈవో జనార్దన్ రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి కలిశారు. ఈ మేరకు వారు ఫెయిల్ అయిన విద్యార్థుల ఉత్తీర్ణతను కలెక్టర్ కు వివరించారు. సందర్భంగా విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యార్థులు పాస్ కావడం చాలా హ్యాపీగా ఉంది.. గ్రేట్ అచీవ్మెంట్.. అని పేర్కొన్నారు. పరీక్షలు రాసిన 95 మందిలో 72 మంది పాస్ కావడం నిజంగా గ్రేట్ అని తెలిపారు. ఇందులో 75.78 శాతం ఉత్తీర్ణత సాధించడం మామూలు విషయం కాదని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కఠోర శ్రమ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని విద్యార్థులు నిరూపించారని పేర్కొన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు మళ్లీ సప్లిమెంటరీ పరీక్షల్లో అవకాశం కల్పించాలని ఆదేశించారు. పాసైన విద్యార్థులతో మళ్లీ పరీక్షలు రాయించి మరింత ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. త్వరలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ఏడవ స్థానం సాధించినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి స్వీట్లు, బుక్స్ ను డీఈఓ అందజేశారు. 96. 65% ఉత్తీర్ణత సాధించారని జిల్లా కలెక్టర్ కు వివరించారు. వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.

## ఆర్థిక క్రమశిక్షణ, అక్షరాస్యతతోనే మహిళా సాధికారత



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్– 30: పెద్దపల్లి మండలం గౌరెడ్డిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక క్రమశిక్షణ, మహిళా చట్టాలపై సిడిపిఓ కవిత, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కవిత, మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ, మహిళా సాధికారిత, గ్రామాభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచించారు. ఉపాధి హామీ మహిళా కూలీలు తమ బాలికలకు చదువు ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిషేధం, వ్యక్తిగత పరిశుభ్రత, సైబర్ నేరాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. అదే విధంగా పని ప్రదేశాలల్లో మహిళలపై హింస, దాడులు, అరాచకాలు జరిగి నప్పుడు సంప్రదించ వలసిన టోల్ ఫ్రీ నెంబర్స్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ సేవలు, అంగన్వాడి సేవలు,వయోవృద్ధులు, వికలాంగుల సంరక్షణ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పలత, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఫలితాల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రభంజనం

**విద్యార్థులను అభినందించిన చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**

సుల్తానాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ): సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు.రికార్డు స్థాయిలో ఫలితాలను సాధిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది ఎస్ఎస్సీ ఫలితాలలో తమ సత్తా చాటారు. పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు డి. శ్రీజ,బి.అభిరామ్,కె.సాయి అవినాష్,పి.విశ్వతేజ,పి.భావన,బి.శ్రీనిధి 10 జిపిఏ పాయింట్లు సాధించగా, ముగ్గురు విద్యార్థులు ఎం.సాయి విష్ణు,ఎం.సాయి మహర్షి,పి.చందు 9.8 జిపిఏ పాయింట్లు సాధించారు. నలుగురు విద్యార్థులు వి.అమూల్య,బి.శేషి కుమార్సి హెచ్.శ్రావ్య,సి హెచ్.మనస్విని 9.7 జిపిఏ సాధించగా 9.5 నలుగురు, 9 జిపిఏ పైన 30 మంది విద్యార్థులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. రానున్న రోజులలో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు. తమ పిల్లలు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో గర్ల్స్ ప్రభంజనం



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ గీతానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల హెచ్ఎం. లోకిని శారద విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భముగా 10 జిపిఏ సాధించిన విద్యార్థులు మిట్టపల్లి రఘునందన్,దూస మనోజ్ లను అభినందించారు ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ 10 జిపిఏ ఇద్దరు, 9.8 జిపిఏ : 03, 9.7 జిపిఏ : 10, 9.5 జిపిఏ: 09, అలాగే 9 జిపిఏ పైన : 62 మంది సాధించారని అలాగే 172 మంది పరీక్ష రాయగా 169 మంది ఉత్తీర్ణులు అయ్యారని అన్నారు. ఇంతటి ఘన విజయం సాధించుటలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులు రాధారాణి,మైలారం తిరుపతి ఉపాధ్యాయులు ప్రకాష్ రావు,భూపాల్ రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్, ర మేశ్, తిరుప తి, కవిత,విజయ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవ రెడ్డి.**
**పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి.**

ఇల్లంతకుంట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) మండలంలోని గాలిపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం ప్రచార నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న ప్రజలను, ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థిచారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఆరోజు ప్రచారంలో చెప్పి ఈరోజు అమలు చేస్తున్నాం ప్రజలందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు గా కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపొందిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలో భాగంగా 5 గ్యారెంటీలను అమలు చేయడం జరిగింది. ఎన్నికలు కోడ్ తరువాత మరో గ్యారంటీ అయినా 2లక్షల రైతు రుణమాఫీ అమలు



చేయడం జరుగుతుంధన్నారు. సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతుగా ధర,ఉపాధి కూలీలకు రోజుకు 400 పెంపు,ప్రతి పేద కుటుంబ మహిళలకు ఏటా లక్ష రూపాయలు,ఆరోగ్య భీమా 25 లక్షలు,యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీ లు అమలు చేయడం జరుగుతుందన్నారు. బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు 10 సంవత్సరాల అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో వడ్ల కటింగ్ చేసి రైతులను మోసం చేసిన ఘనత టీ ఆర్ఎస్ ప్రభుత్వంకదా అని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు ని చేతు గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాల పోచయ్య, జిల్లా నాయకులు ఒగ్గు రమేష్, కర్ణాకర్ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కేశవేణి రాజేశం,మైనార్టీ అధ్యక్షులు జమాల్, జెట్టి మల్లేశం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్, బీసీ సెల్ అధ్యక్షులు ప్రసాద్,అనిల్,కేశవ్, సంపత్ రెడ్డి, రవి, సుదగోని వెంకటేష్ గౌడ్, బాబు, కోత్తపల్లి బాబు, తిరుపతి రెడ్డి, నర్సింహా రెడ్డి, మహేందర్ రెడ్డి,అంజయ్య, కానుకయ్య, విజయ్, మనిదీప్, మల్లయ్య,మంజూరి అలీ, శ్రీను,మహిళా అధ్యక్షురాలు సత్యవతి, జ్యోతి, సరిత తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వచ్చి వృద్ధురాలు మృతి

**గతంలో కాంగ్రెస్ బహిరంగ సభ కి వచ్చి మహిళ మృతి**
**కాంగ్రెస్ పార్టీకి కలసిరాని జమ్మికుంట బహిరంగ సభ**

జమ్మికుంట, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ) : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభ కు వచ్చిన అంబాల ఐలమ్మ (65) అనే వృద్ధ మహిళ ఎండ వేడిమి తట్టుకోలేక చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ అనే వృద్ధ మహిళ సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వచ్చి సభా ప్రాంగణంలో కళ్ళు తిరుగుతున్నాయని తనతో వచ్చిన వారికి చెప్పి ఇంటికి వెళ్తానని సభా ప్రాంగణం నుండి బయటకు వచ్చి తాను వచ్చిన వాహనం ఎక్కడైతే పార్కింగ్ చేశారో అక్కడికి వెళ్లాలని ఉద్దేశంతో వెళ్తుండగా స్పృహ తప్పి పడిపోయిందని వెంటనే గమనించిన స్థానికులు జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా అప్పటికే ఆమె చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారానికి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకి హాజరై ఇంటికి వెళ్తున్న క్రమంలో వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన ఒక మహిళ ట్రాక్టర్ మీద నుండి పడి మృతి చెందింది...సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి వచ్చిన రెండు సమావేశాలలో ఇలాంటి ఘటన జరగడం పలువురుని కలిచివేసింది.

## సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతీ) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మే 3న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం జరిగే బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు. స్థానిక పాత ఎల్లమ్మ గుడి సమీపంలోని మైదానంలో మే 3న మధ్యాహ్నం మూడు గంటలకు బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి కేకే మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం బహిరంగ సభ స్థలి ప్రాంగణాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా ఎన్నికల ప్రచార సభను నిర్వహిస్తున్నారు. ఇందు కోసం భారీ బహిరంగ సభ నిర్వహణకు కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సభా స్థలి పరిశీలన అనంతరం కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారీ ఎత్తున సిరిసిల్ల నియోజకవర్గం నుండి జనాన్ని, పార్టీ శ్రేణులను, శ్రేయోభిలాషులను తరలించి సభను విజయవంతం చేయడం కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎంత మందిని ప్రజల్ని తరలించాలో, పార్టీ శ్రేణులకు ఉత్సాహం కలిగించడానికి సమాలోచనలు చేస్తున్నట్టు తెలిపారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సభ ప్రాంగణం పరిశీలన లో కాంగ్రెస్ నాయకులు నాగల సత్యనారాయణ గౌడ్, గడ్డం నరసయ్య, చొప్పదండి ప్రకాష్, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, అకునూరి బాలరాజు, నేరెళ్ల శ్రీకాంత్, రెడ్డి నాయక్, కుడిక్యాకల రవి, వెంగళ లక్ష్మీ నరసయ్య, వెలుముల తిరుపతిరెడ్డి, బైరి ప్రభాకర్, గుండ్లపల్లి గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి అర్వింద్ జాగ్రత్తగా మాట్లాడు తిరుగబడితే బాగోదు కాంగ్రెస్ హెచ్చరిక



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అర్వింద్ నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఉర్కొనేది లేదని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ఎంపీ అర్వింద్ పై ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో నాయకులను గౌరవించండం నేర్చుకో అంకుల్ అనే పదం ఇంకోసారి రిపీట్ అయిందంటే తీవ్ర స్థాయిలో రెచ్చిపోవలసి వస్తాదని ఆమె హెచ్చరించారు. బుధవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గంలో జన జాతర సభకు వస్తుండడంతో జగిత్యాల నియోజకవర్గం నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కొత్త మోహన్ మాట్లాడుతూ జీవన్ రెడ్డి 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయంలో ఎన్నో నేర్చుకున్నామని జగిత్యాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. బండ శంకర్ మాట్లాడుతూ భోగ శ్రావణి పదవుల కోసం పార్టీలు మార్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఉర్కొనేది లేదని మండిపడ్డారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ జగిత్యాలకు జీవన్ రెడ్డి చేసింది ఏమి లేదని అంటుంటే విడ్డురంగా ఉందని జగిత్యాల నియోజకవర్గంలో ఇంజినీరింగ్ అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్ ప్రతి అభివృద్ధి పని చేసింది జీవన్ రెడ్డి అని మీ ఎంపీ అర్వింద్ ఎం అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్లెపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, అనిత, చాంద్ ఫాషా, అశోక్, లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కోటి 29 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 25 లక్షలకు పైగా విడుదల

**పెద్దపల్లి పార్లమెంట్**
**రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –30: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 29 లక్షల 71 వేల 362 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 25 లక్షల 63 వేల 682 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 21 లక్షల 28 వేల 470 రూపాయలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 17 లక్షల 20 వేల 790 రూపాయలను విడుదల చేశామని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో10 లక్షల 5 వేల 500 రూపాయలు , ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో26 లక్షల 76 వేల 710 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని అన్నారు. చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 45 లక్షల 56 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 13 లక్షల 72 వేల 930 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటి వరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 29 లక్షల 71 వేల 362 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 25 లక్షల 63 వేల 682 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 4 లక్షల 7 వేల 680 రూపాయలు విడుదల చేయలేదని ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వాగును తోడేస్తున్న అక్రమార్కులు

**అక్రమార్జకులకు పట్టుకొమ్మ**
**చోద్యం చూస్తున్న అధికారులు**

మానకొండూర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం లోని పెద్ద చెరువు నుండి మొదలుకొని ముత్తారం చెరువుకు కెనాల్ వరద నీటితో పాటుగా తీరం వెంట రైతులకు సాగునీరు అందించే అందించే కేశవపట్నం వాగు లోని దొడ్డు ఇసుకను కొన్నాళ్ల నుండి అక్రమంగా తోడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి లక్షల రూపాయలను ఆర్జిస్తున్నారని, అక్రమార్జకులకు ఈ వాగు పట్టుకొమ్మల పరిణమించిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేశవపట్నంలోని మార్కెట్ యార్డు సమ్మక్క గద్దెల నుండి మొదలుకొని గ్రామంలోని పెద్ద చెరువు వరకు యథేచ్ఛగా వాగులోని ఇసుకను యంత్రాలతో కుప్పలుగా పోసి గిరాకీ కలిగినప్పుడు ట్రిప్పుకి 12 నుంచి 1500 రూపాయలకు అక్రమంగా ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలను ఆర్జిస్తున్నారని, కూత వేటు దూరంలోనే పోలీస్ స్టేషన్ ఉన్న ఈ తంతు బహిరంగంగానే





సాగుతున్నదనే సమీప రైతులు ఆరోపిస్తున్నారు. ఇంత చోద్యం జరుగుతున్న అధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోజుకి కనీసం ఈ వాగు నుండి సుమారు 20 ట్రిప్పుల వరకు ఇసుకను తరలిస్తున్న సంబంధిత మైనింగ్ శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించకపోవడం వెనక అసలు మతలబు ఏమిటని గ్రామ ప్రజలు, రైతులు చెవులు గొణుక్కుంటున్నారు. అంతేకాకుండా ఈ ఇసుక అక్రమ తరలింపుతో వాగు తీరం వెంబడి ఉన్న వ్యవసాయ బావులకు ముప్పువాటిల్లుతున్నదని, అసలే నీటికి కరువు ఏర్పడిన తరుణంలో వ్యవసాయ భావుల్లో భూగర్భ జలాలు అడుగంటి సాగు బడికి ఇబ్బంది కలుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్జకులు తమ ఇష్టారీతిన వాగుని తోడేస్తున్నారని పత్రికా ముఖంగా పలుమార్లు మొరపెట్టిన అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అక్రమ ఇసుక రవాణా దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం ఉత్తీర్ణత

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్**






Telangana Minorities Welfare Department
Peddapalli District

Date: 30-04-2024

Telangana Minorities Residential Educational Institutions Society (TMREIS)

TMREIS SSC Result for the academic Year 2023-24

| S.No | Name of the School | Appeared | Passed | Failed | Pass % |
|---|---|---|---|---|---|
| 01 | TMR School (G-I) Peddapalli | 50 | 50 | 0 | 100% |
| 02 | TMR School (G-I) Manthani | 31 | 31 | 0 | 100% |
| 03 | TMR School (B-I) Ramagundam | 48 | 47 | 01 | 98% |
| | Total | 129 | 128 | 01 | 99% |

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ –30:పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 3 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి 10వ తరగతి పరీక్షలు రాసిన 129 మంది విద్యార్థులలో 128 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఒక విద్యార్థి మాత్రమే ఫెయిల్ కావడం జరిగిందని, 99 శాతం ఉత్తీర్ణత సాధించడంలో కృషిచేసిన ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బందికి, సహకరించిన ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలుపు తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



కోరుట్ల ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి : రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగాకోరుట్లలో జరుగు సభాస్థలి, హెలిప్యాడ్, వి ఐ పి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు సభా స్థలికి వచ్చి వెళ్లే దారులును బుధవారం ఎస్పీ పరిశీలించారు. అదేవిధంగా జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు. అనతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట డిఎస్పి ఉమమహేశ్వర రావు, సి.ఐలు నవీన్, సురేష్, ఎస్.ఐలు చిరంజీవి, కిరణ్ , కిరణ్ కుమార్ ఉన్నారు.

# పది ఫలితాల్లో నారాయణ విద్యార్థులు హవా



ప్రజాజ్యోతి,కరీంనగర్,బ్యూరో: తెలంగాణ పది ఫలితాల్లో నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. స్థానిక బోయవాడలోని నారాయణ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నారాయణ బ్రాంచ్ ఎ.జి.ఎం చైతన్య రావు 10 జీ.పీ.ఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎల్లాల.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, స్థాపించిన గత మూడు సంవత్సరాల నుండి 100% ఉత్తీర్ణత సాధిస్తూ ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ఆరుగురిలో ఒకరు 10 జీపీఏ నలుగురికి 9 జిపిఏ ఆ పైన ఉత్తమ ఫలితాలను అందించినట్టు గర్వంగా తెలిపారు. ఏటేటా నారాయణ తమ ఫలితాలను తానే అధిగమిస్తుందన్నారు. గ్రేడ్ పాయిట్ అయినా, మార్కులైనా తమ సంస్థనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం.అన్నం చైతన్య రావు గారు అన్ని బ్రాంచీల ప్రిన్సిపల్స్ ,హై స్కూల్ కోఆర్డినేటర్, అకాడమిక్ డీన్స్ ,వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థుల విజయకేతనం




ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో: పదవ తరగతి ఫలితాల్లో మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 7గురు విద్యార్థులు 10 కి 10 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. అయిజా రెహనాజ్, బింగి సన్విత, వహీదున్నీస్సా, బి అక్షయ, జె జాహ్నవి, ఎస్ అక్షయ, కె దీపాన్విత లు 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా 11 మంది విద్యార్థులు 9.8 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు తెలిపారు. 9.7 జీపీఏ గ్రేడ్ 12 మంది, 9.5 జీపీఏ 15 మంది విద్యార్థులు సాధించగా మొత్తం 9 పై జీపీఏ గ్రేడ్‌ను 66 మంది విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ జీపీఏ గ్రేడ్ లు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులందరు ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కరీంనగర్ లో గత 38 సంవత్సరాలుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని అన్నారు. విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు స్టేట్ ర్యాంక్‌లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్‌లు కడారి సునీతా రెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతా రెడ్డిలతో పాటు ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# మహిపాల్ రెడ్డి హత్య కేసును ఛేదించిన పోలీసులు

**మద్యం మత్తులో ఘర్షణ హత్య**



మల్యాల, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం రాజారం లో ఏప్రిల్ 22 వ తేదీ న రామన్న పేట గ్రామానికి చెందిన ముస్కు మహిపాల్ రెడ్డి ని హత్య కేసును మల్యాల పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సిఐ నీలం రవి తెలిపిన ప్రకారం రామన్నపేట గ్రామానికి చెందిన ముస్కు మహిపాల్ రెడ్డి జగిత్యాల లావణ్య చికెన్ సెంటర్లో పనిచేసేవాడని ఏప్రిల్ 22 వ తేదీ ముస్కు మహిపాల్ రెడ్డి అతని స్నేహితుడు ఎ 2 రాంపల్లి మహేందర్ బాలాజీ బార్ లో మద్యం సేవిస్తుండగా,మహేందర్ కు తెలిసిన వ్యక్తి ఎ 1 సిద్ధిబియా రావడంతో మహిపాల్ కు పరిచయం చేసి ముగ్గురు కలిసి మద్యం సేవించారు.బార్ నుండి బయటకు వచ్చిన వారు మద్యం సరిపోకపోవడంతో ముగ్గురు కలిసి ఆటోలో వెళ్లి ధరూర్ లో మద్యం కొనుగోలు చేసి రాజారామ్ గ్రామ శివారు ఎస్సారెస్పీ కెనాల్ గేట్ల వద్ద కూర్చొని మద్యం సేవిస్తున్న సమయంలో మహిపాల్ రెడ్డి సిద్ధి బియాకు మద్యం పోయకపోవడంతో వారి మధ్య ఘర్షణ జరిగి మహిపాల్ రెడ్డి వారిని దుర్భాషలాడాడు.వారు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడంతో మహేందర్ మరియు సిద్ధి బియా ఇద్దరు కలిసి మహిపాల్ రెడ్డి పై దాడి చేశారు,మహిపాల్ రెడ్డికి నోటి నుండి రక్తస్రావం కావడంతో హతమార్చి కాల్చి వేయడానికి ఆటోలో ఉన్న చెదరి అరటిపండ్ల ట్రే బాక్సును మైపాల్ రెడ్డి పొట్టపై పెట్టి వారి వద్ద ఉన్న లైటర్ తో నిప్పు అంటించారు.హత్యానంతరం కరీంనగర్ లో తిరుగుతూ పోలీస్ లు వెతుకుతున్నారనే ఆలోచనతో ఇంట్లో నుండి డబ్బులు తీసుకుని హైదరాబాద్ పారిపోవాలనే ఆలోచనతో ఆటోలో వస్తుండగా మంగళవారం కొండగట్టు లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి,వెనుకకు తిరిగి పారిపోయే ప్రయత్నం చేస్తున్న వారిని పట్టుకున్నట్లు తెలిపారు.నిందితుడు రాంపల్లి మహేందర్ పై జగిత్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో దొంగతనానికి సంబంధించిన పలు కేసులు ఉన్నాయని,కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించనున్నట్లు తెలిపారు.




# 3న కేసీఆర్ రోడ్ షో ను జయప్రదం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఈ నెల 3న నిర్వహించ తలపెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తారని బి.ఆర్.ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలు కార్మికునికి, కార్పొరేట్ అధినేతకు మధ్య పోటీ జరుగుతుందని, పెద్దపెల్లి పార్లమెంటు లో ఏ ఊరు ఎక్కడ ఉందో, ఎక్కడ ఏ సమస్య ఉందో తదితర అంశాలపై ఎలాంటి అవగాహన లేని అభ్యర్థికి బిజెపి,కాంగ్రెస్ టికెట్ కేటాయించయన్నారు.బిజెపి అభ్యర్థి ఎప్పుడైనా ప్రజా సమస్యల పై ఎప్పుడైనా ప్రజల కోసం మాట్లాడలేదన్నారు. కొప్పుల ఈశ్వర్ గెలిపిస్తే సింగరేణి ప్రైవేట్ పరంగా కాకుండా చూస్తారని, ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడారిగా చేస్తారన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 3న గోదావరిఖని కి వస్తున్నారని, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన చౌరస్తాలో నిర్వహిస్తున్న రోడ్డు షోలో పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని చందర్ కోరారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు పిటి స్వామి,నూతి తిరుపతి, తోడేటి శంకర్, సి హెచ్. మొగిలి, మురళీధర్ రావు, చెలుకలపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, పిల్లి రమేష్,కనకరాజు,సంధ్యారాణి,పద్మ పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో వికసించిన లోటస్ పాండ్ విద్యార్థులు

- పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత
- తక్కువ మంది విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు
- పాఠశాల చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు




జమ్మికుంట, ఏప్రిల్30( ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించింది..పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎల్ పల్లవి 10/10 జీపీఏ మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల చైర్మన్,కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు..9.7 ఇద్దరు విద్యార్థులు అభినయ్,సంతోష్,9.5విన్సిత,9.3హస్వీత,9.2అజయ్,9.0 ఇద్దరు విద్యార్థులు భావన, సంధ్యారాణి మార్కులు సాధించారని, పాఠశాలలో మొత్తం 12మంది విద్యార్థులు కాగా 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.. కష్టపడి 100% ఉత్తీర్ణత తీసుకువచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు,పుల్లూరి దయాకర్ రావు, గుజ్జ తిరుపతి రావు, పుల్లూరి ఉదయ్ రావు,టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# బారీ ఇసుక డంపు సీజ్



మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : మంథని మండలం మల్లేపల్లి గ్రామ పంచాయితి పరిధిలో భారీగా నిల్వ చేసిన ఇసుక డంపును రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మల్లెపల్లి శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఇసుక నిల్వలు ఉన్నట్లు మంథని పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు గుర్తు తెలియని వ్యక్తులచే నిల్వ చేయబడిన సుమారు 20 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును సీజ్ చేసి తహశీల్ కార్యాలయానికి తరలించినట్టు మంథని ఆర్ఐ రాజిరెడ్డి పేర్కొన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగి కే రాజశేఖర్ పదవి విరమణ



వేములవాడ, ఎప్రిల్ 30, (ప్రజాజ్యోతి): వివిధ హోదాలో పని చేసుకుంటూ పర్యవేక్షణ గా పనిచేసేన కే. రాజశేఖర్ ఈరోజు పదవి విరమణ గావించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు, ఏఈఓ ప్రతాప నవీన్, పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, వరి నర్సయ్య, అరుణ్, నాగుల మహేష్, ఎడ్ల శివ సాయి తదితరులు పాల్గొన్నారు.




## తిరుగులేని ఫలితాలతో 'కాకతీయ' విజయ దుందుభి

- 24మంది విద్యార్థుల కి 10/10జిపిఏ
- 20మంది విద్యార్థులకు 9.8 జిపిఏ
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల చైర్మన్
- ఈ విద్య సంవత్సరం నుండి సిబిఎస్ సిలబస్ ప్రారంభం
- కతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు

జమ్మికుంట, ఏప్రిల్30( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కాకతీయ పాఠశాలల విద్యార్థులు తిరుగులేని ఫలితాలతో విజయ దుందుభి మోగించారు.. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 24 మంది విద్యార్థులకు 10/10 జిపిఏ, 20మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించి మరో సారి సత్తా చాటారని కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు తెలిపారు.. 10/10 సాధించిన విద్యార్థులు సిరి చందన, వరుణ్ తేజ్, అఖిల్, తనీష్ చంద్ర, లిఖిత, మేఘన,క్రీతి,హార్షిత, అభినవ్ రెడ్డి, తపస్య, సాయి శృతి, సాయి తేజ, శివాని, సూర్య ప్రతాప్ రెడ్డి, అక్షిత, నందకిషోర్, పల్లవిఠాకూర్, హార్సలామ్ హైదర్, విష్ణు తేజ, కౌశిక్, అశ్వంత్, శ్రీతన్య, శ్రీ సహస్ర, జశ్వంత్ మొత్తం24మంది విద్యార్థులు అని తెలిపారు.. ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ ఈ ఫలితాల వెనుక నిరంతర పర్యవేక్షణ ,విద్యార్థుల శ్రమ , తల్లిదండ్రుల ప్రోత్సాహం, టీచర్ల కృషి, పటిష్ఠమైన ప్రణాళికతో దిశానిర్దేశం చేయడం, విద్యార్థుల నిరంతర సాధన వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.. ఈ నూతన విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు మరింత పటిష్టమైన విద్యను అందించుటకు జిల్లా కేంద్రాలకు దీటుగా జమ్మికుంట పట్టణంలోనే సిబిఎస్ సిలబస్ ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుటకు శ్రీ కాకతీయ పాఠశాలలో సెంట్రల్ బోర్డు నిబంధనలకు అనుగుణంగా అన్ని రకాల సబ్జెక్టులకు ల్యాబ్స్ , ప్రత్యేక లైబ్రరీ , కంప్యూటర్ శిక్షణ, క్రీడలు, లాంటి అన్ని రకాల వసతులతో కూడిన అధునాతన భవనం ఏర్పాటు చేశామని తెలిపారు..ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే దేశ అభివృద్ధి



కొడిమ్యాల,ఏప్రిల్ 30,(ప్రజాజ్యోతి):కాంగ్రెస్ పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఎన్ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు వినయ్ అన్నారు.మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కరీంనగర్ ఎంపి గా వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.దేశ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పేర్కొన్నారు.దశాబ్ద కాలంగా బిజెపి పార్టీ కేవలం మాటల ప్రభుత్వంగా మిగిలి పోయిందని బండి సంజయ్ పూర్తి స్థాయిలో ఎంపి గా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ గౌడ్,విక్రమ్ గౌడ్,నిఖిల్,అఖిల్,వంశి తదితరులు పాల్గొన్నారు.

# దళితులు ఆత్మ గౌరవంతో బతుకుతున్నారు

**కవ్వంపల్లి సోదరుడిపై మండిపడ్డ దళిత నాయకులు**

మానకొండూర్, ఏప్రిల్ 30,(ప్రజాజ్యోతి) నగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ దళిత సంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంతడుపుల సంపత్ మాట్లాడుతూ. సోమవారం తిమ్మాపూర్ మండలంలోని కొత్త పెళ్లి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన దళితులందరినీ ఏకం చేసి నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు ప్రకాష్ దళితులను అవమానపరిచే విధంగా వెయ్యి రూపాయలకు ఓటు అమ్ముకుంటామని దానికి ఇంకో సున్నా కలిపితే ఇంకోటి అమ్ముకుంటాం ఇంకో సున్నా కలిపితే ఇంకొకటి అమ్ముకుంటామని ఇలా చివరికి ఇల్లాలిని కూడా అమ్ముకుంటామని మాట్లాడిన మాటలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారని అలాంటి దళితులను కించపరిచే విధంగా దళిత మహిళలను అమ్ముడుపోతున్నారని అనడం సరికాదని అన్నారు. తక్షణమే ప్రకాష్ అన్న మాటలను వెనక్కి తీసుకొని దళితులకు క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.



నీ అన్న ఎమ్మెల్యేగా ఉన్న నీకు రాజకీయ అండదండలు ఉన్న భయపడే ప్రసక్తి లేదని మిమ్మల్ని నిలదీసి ఎక్కడికక్కడ స్తంభింప చేస్తామని మానకొండూరు నియోజకవర్గం లో మిమ్మల్ని తిరగనియ్యమని నియోజకవర్గ దళితుల తరఫున హెచ్చరిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి ఒక దళితుడై ఉండి కూడా సమావేశాలలో గాని ఎక్కడ చూసినా ఏక చక్రాధిపత్యం వహిస్తూ దళితులను అనగదొక్కే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఇకనుండి నీ ప్రవర్తన మార్చుకుని ప్రజల మధ్య మాట్లాడుతూ దళితులనే కాదు ఎవరినైనా కించపరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నీవు ఒక దళితుడికే పుట్టి ఉంటే అలా మాట్లాడేవాడివి కాదని దళిత మహిళలపై ఇలా మాట్లాడడం సిగ్గుచేటని అసలు మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ లేక ఆయన సోదరుడు ప్రకాషా ఎవరనేది అర్థం కావడం లేదని అన్నదమ్ములు ఇద్దరు మాట్లాడే భాష మార్చుకోవాలని హితువు పలికారు. ఎమ్మెల్యే కవంపల్లి మీ తమ్ముని అదుపులో పెట్టుకుని మీ భాషను కూడా అదుపులో పెట్టుకొని మన వాళ్లను మనమే కించపరుచుకునే విధంగా ప్రవర్తించకూడదని సూచించారు. మీ బాష మీ ప్రవర్తన మారకుంటే నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క దళిత బిడ్డ కూడా ఓటు వేయని పరిస్థితి తీసుకొస్తామని దీనికోసం గడపగడపకు తిరుగుతూ తమరు మాట్లాడిన వీడియో చూపించి దళితులపై ఈ విధంగా మాట్లాడే వ్యక్తులకు ఓటు వేయవద్దని ప్రచారం చేస్తామని వెంటనే నియోజకవర్గంలోని ఏ అంబేద్కర్ కూడలికైన వచ్చి అన్నదమ్ములు ఇద్దరు భేషరతుగా క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని దళిత సంఘాల నాయకులు గంటా మైపాల్, లింగాల లక్ష్మణ్, ఎనగందుల సుదర్శన్, కనుకుంట్ల అభిలాష్, అంతడుపుల సంపత్, సంగుపట్ల మల్లేశం, వద్లూరి శంకర్, ఇసుకల అంజయ్య, ఎలుక దేవయ్య, బిగుల్లా దుర్గా దర్శన్, బొజ్జ కోటిలింగం, కొమ్ము సంపత్, దప్పు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీలకు కరీంనగర్ పార్లమెంట్ పరిదిలో ఓటేసే పరిస్థితి లేదు



**పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినిపెల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి.**
**రాజన్న సిరిసిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ సిద్దం వేణు.**

ఇల్లంతకుంట ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి )రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిని పల్లి వినోద్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని మండలం లోని దాచారం గ్రామంలో మంగళవారం రోజున మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, రాజన్న సిరిసిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ సిద్దం వేణు ఇంటి ఇంట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రశ్నించే గొంతు ఉండాలని.ఈ పార్లమెంటు ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైనవని అని అన్నారు...వినోద్ కుమార్ ని గెలిపిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి నిధులు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని అన్నారు.ఈ రోజుల లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల కు ఓటేసే పరిస్థితి లేదని అన్నారు.. ప్రతి కార్యకర్త గ్రామాల్లో గడపగడపకు వెళ్లి 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన గురించి వివరించాలని అన్నారు.. బిజెపి పార్టీ దేవుని పేరు చెప్పి ఓట్లు దండుకునుడు తప్ప.. పలు నియోజకవర్గాలలో పావు కిలోమీటర్ కూడా రోడ్డు వేయలేదని అభివృద్దికి ఆమడ దూరంలో ఉన్నాడని అన్నారు.. నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూశామని.. ఆచరణ సాధ్యం గాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు.. గ్రామాల్లో రైతులు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిజెపి నాయకులు కుల మతవిద్వేషాలను రెచ్చగొట్టి... పిల్లల భవిష్యత్ ను సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. నేను హిందువును అని చెప్పుకునే బండి సంజయ్... కరీంనగర్ కు ఒక గుడి తేలేదు బడి తేలేదన్నారు. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.గ్రామాల్లో చర్చ పెట్టి బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బర్ల తిరుపతి,మాజీ సర్పంచ్ పొన్నం పర్శరాంలు గౌడ్, సీనియర్ నాయకులు వాడె సంజీవరెడ్డి,గజ్జెల దేవరాజు,అనంతగిరి మాజీ ఉప సర్పంచ్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు కుడుముల నాగరాజు,నాయకులు జక్కుల రామచంద్రం,దురుముట్ల రాజు,మారవేణి రమేశ్,కట్కూరి ముత్యం,ముద్దరవేణి వెంకటేశ్,బర్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు బిఆర్ఎస్ మండల నాయకుల ప్రచారం

మానకొండూర్, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి) మానకొండూరు నియోజకవర్గంలోని శంకరపట్నం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంటా మహిపాల్ ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు కేశవపట్నం వాణిజ్య సముదాయంలోని ప్రతి దుకాణం గడపగడపకు వెళ్లి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయినపల్లి వినోద్ కుమార్ ని బలపరుస్తూ, కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని, గత ఎంపీగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఆయన చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు గుర్రం రామస్వామి, వావిలాల రాజు, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల కుమార్, నాయకులు కొత్తపల్లి రవి, గుర్రం శ్రీకాంత్, పంజాల సంపత్, తాళ్లపల్లి శ్రీనివాస్, బొజ్జ కోటి, రవి, కల్లూరి పోచయ్య, గొడిశాల తిరుపతి,మాజీ ఉపసర్పంచ్ గజ్జెల్లి హనుమంతు , పార్థసారథి జక్కని సంజయ్ కుమార్, రషీద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవులు ముగిసేలోగా మరమ్మతు పనులు పూర్తి చేయాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**
**వట్టెంల, ఫాజుల్ నగర్లో పాఠశాలల పరిశీలన**

వేములవాడ, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి): వేసవి సెలవులు ముగిసేలోగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతుల మరమ్మతు పనులు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వేములవాడ రూరల్ మండలం లోని వట్టెంల, ఫాజుల్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్ లలో తరగతి గదులు, మరుగు దొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగు దొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇక్కడ జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## అంటరానితనం నిర్మూలించడం మనందరి బాధ్యత : తహసిల్దార్ జాహీద్ పాషా



కాల్వ శ్రీరాంపూర్,,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 30 అంటరానితనం నిర్మూలన అందరి బాధ్యతగా తీసుకొని నిర్మూలనకు అందరూ పాటుపడాలని తహసిల్దార్ జహేద్ పాషా అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ఖాన్పేట గ్రామంలో గల దళితవాడల్లో అంటరానితన నిర్మూలన కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు చిన్న పెద్ద కులము అని తేడాగా చూస్తే చట్టరీత్యా నేరమని అందుకు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన్ చారి తో పాటు వివిధ శాఖల అధికారులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు





# నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం

పెద్దపల్లి ప్రతినిధి: సర్కార్: ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటలు వినోదం, ఎనిమిది గంటలు విశ్రాంతి కావాలన్న డిమాండ్ తో 1886లో షికాగోలోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఈ మేడే పుట్టుకకు పునాది వేసింది. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నిలదీస్తూ 1886 మే 1న చాలా మంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తర్వాత షికాగోలోని హే మార్కెట్లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉధృతంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఈ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలు నిరసన ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి. 1890 మే 1న బ్రిటన్ లోని హైడ్ పార్కులో చేపట్టిన ప్రదర్శనకు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం ఎనిమిది గంటలు మాత్రమే పని వేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్. ఆ తర్వాత అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలు, చనిపోయిన వారికి గుర్తుగా మే ఒకటిని కార్మిక దినోత్సవం గా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. ఆపై ప్రపంచవ్యాప్తంగా మేడే స్వరూపం మారుతూ వచ్చింది. అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలు నిరసన ప్రదర్శనలు చేపట్టడం పరిపాటయింది.1900 నుంచి 1920 వరకు యూరప్ లో ప్రభుత్వ ధనిక వ్యాపారులతో సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే 1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మే ఒకటిని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు. హిట్లర్ పాలనలో ఆరోజున జాతీయ కార్మికుల దినోత్సవం జరుపుకునేవారు. ఇటలీలో ముస్సోలిని స్పెయిన్ లో జన్ లన్ ప్రాంతాలు మేడే పైన అనేక ఆంక్షలు విధించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరోపియన్ దేశాల్లో మే ఒకటిని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి రావడం మొదలయ్యాయి. అటు సంక్షేమ పథకాల అమలుతో పాటు నిరసన కార్యక్రమాలు మే ఒకటి వేదికగా మారింది. వేరువేరు దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థ పై నిరసన ప్రదర్శనలు కూడా ఆ రోజునే మొదలయ్యాయి. అనేక ఇతర కార్మిక ఉద్యమాలు "మే డే" నాడే ప్రాణం పోసుకున్నాయి. భారత్ లోని కొన్ని రాష్ట్రాల్లో మే డే ని సెలవుదినంగా పాటిస్తారు. ట్రేడ్ యూనియన్లు ఇదే రోజున ధర్నాలతో పాటు ర్యాలీలు ఇతర ప్రదర్శనలను చేపడతారు. కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలు మెరుగవ్వాలన్నది చాలా కాలంగా లేబర్ యూనియన్ల ప్రధాన డిమాండ్ గా మారింది.

**మే డే అంటే ఏమిటి?**

మే 1 అంటే "మే డే"అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. కానీ అమెరికాలో మాత్రం దీన్ని లాయల్టీ డే గా వ్యవహరిస్తారు. నిరసిస్తూ రగిలిస్తూ వేసిన ముందడుగుగా "మే డే".

ప్రతి సంవత్సరం మే 1వ తేదీన షీకాగో అమరవీరులకు గుర్తుగా జరుపుకునే స్మారక దినం. ఐరోపాలో పారిశ్రామిక విప్లవం మొదలైన తర్వాత భారీ పరిశ్రమలు స్థాపించి కార్మికులతో రోజుకు 18 గంటల వరకు చేయించుకునేవారు. 1884లో తొలిసారిగా రోజుకి 8 గంటలు మాత్రమే పని ఉండాలని కార్మికులు ఆందోళన ప్రారంభించారు. ఈ ఆందోళన 1886 నాటికి తారస్థాయికి చేరింది. 1886 మే 1న 40 వేల మంది కార్మికులు సమ్మె మొదలుపెడితే 3 మే నాటికి ఈ సంఖ్య లక్ష మందికి చేరుకుంది. యాజమాన్యాలు పోలీసుల సహాయం కోరి కార్మికులపై ఉసిగొల్పారు. ఈ సమయంలో కార్మికులపై పోలీసులు జరిపిన కార్పోల్లో ఇద్దరు మరణించారు. దీంతో ఆగస్టు స్పైస్, పర్సన్స్ క్లోరిన్, మోస్ట్ లూయిస్ లింగ్ అనే కార్మిక నాయెకుల ఆధ్వర్యంలో పారిశ్రామిక సంస్థ ముందు పెద్ద ప్రదర్శన జరిగింది. శాంతియుతంగా జరుగుతున్న ఈ ప్రదర్శన మీద పోలీసులు హే మార్కెట్ వద్ద 4 మే రోజున తిరిగి జరిగిన కాల్పుల్లో 8 మంది మరణించారు. 40 మంది గాయపడ్డారు. తర్వాతి రోజుల్లో గాయపడిన వారిలో మరో ఏడుగురు చనిపోయారు. ఈ కాల్పులకు కార్మిక నాయకులే కారణమని వారి మీద హత్య నేరం మోపి అరెస్టు చేశారు. నవంబర్ 11, 1887లో ఈ కార్మిక నాయకులను దోషులుగా నిర్ధారించిన కోర్టులు ఉరిశిక్ష అమలు చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ మరో కార్మిక నాయకుడు తన నోటిలో బాంబు పెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఉదంతాన్ని హే మార్కెట్ దారుణ హత్యకాండగా చరిత్రకారులు వర్ణిస్తారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలు నిరసన ప్రదర్శనలు చోటు చేసుకున్నాయి. 1890 మే 1న బ్రిటన్ లోని హేద్ మార్కెట్ లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం ఎనిమిది గంటలు మాత్రమే పని వేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్. ఆ పైన అనేక దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా శ్రీకాకుళంలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవం గా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. ఆపై ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది. అనేక దేశాల్లో ఆరోజున పోరాటాలు, నిరసన ప్రదర్శనలు, చేపట్టడం పరిపాటయింది.

**మహనీయులు రక్తాన్ని చిందించిన రోజు**

కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలోని కొందరు రక్తం చిందించి కేవలం తమ దేశంలో కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగును అందించారు. మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని శ్రామికులు కొందరు గొంతెత్తారు.

**కలకత్తా హౌరా రైల్వే స్టేషన్ లో కార్మికుల సమ్మె**

భారతదేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు హక్కుల కోసం హౌరా రైల్వే స్టేషన్ లో 1862 లో సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ లో మేడేను పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుంచే కార్మిక వర్గాల్లో చైతన్యం మొదలైంది. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది.ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక అంశంతో మేడే ఉత్సవాలు నిర్వహిస్తారు. ఏటా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకుంటారు.ల

